NIJAM News
Voice of Truth

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 18-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 48 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### మొన్న హెయిర్ డ్రైయర్...

పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 సీజన్‌లో బాగా ఆడిన ఆటగాళ్లకు ఇస్తున్న గిఫ్టులు సోషల్ మీడియాలో కామెడీ సృష్టిస్తున్నాయి. ఇటీవల ఒక ఆటగాడికి హెయిర్ డ్రైయర్ కానుకగా ఇవ్వగా, తాజాగా మరో ఆటగాడికి ట్రిమ్మర్ ను ఇచ్చారు. ఖలందర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కరాచీ కింగ్స్ జట్టు ఓటమి పాలైనప్పటికీ, ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ హసన్ అలీ అద్భుత ప్రదర్శనకు గాను అతనికి 'ట్రిమ్మర్' ను బహుమతిగా అందజేశారు.



## ఫ్యూచర్ సిటీలో.. రూ.1,000 కోట్లు

# మారుబెనీ కంపెనీ పెట్టుబడులు

- తొమ్మిది లైన్ల మెట్రోను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- సోనీ సంస్థ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో పెట్టుబడుల అవకాశాలపై వివరించిన ముఖ్యమంత్రి
- తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన
- ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు
- దాదాపు రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలు

ఏప్రిల్18,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జపాన్లో ఘన స్వాగతం లభించింది. మరోవైపు జపాన్ వెళ్లింది మొదలు పలు సంస్థలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతూ బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ న్ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలున్నాయి. ఫ్యూచర్ సిటీలో మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఫార్మా ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది.

## సన్ రైజర్స్ పై నెగ్గిన ముంబయి ఇండియన్స్

- 4 వికెట్ల తేడాతో నెగ్గిన ముంబయి ఇండియన్స్
- 163 పరుగుల టార్గెట్ ను 18.1 ఓవర్లలో కొట్టేసిన వైనం
- తలో చేయి వేసిన ముంబయి బ్యాటర్లు
- తేలిపోయిన సన్ రైజర్స్ బౌలింగ్



ఏప్రిల్18,(నిజం చెపుతాం) సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఇవాళ ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ ఓటమిపాలైంది. వాంఖెడే స్టేడియంలో ఆసక్తికరంగా జరిగిన మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గారు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 162 పరుగులు చేశారు. అనంతరం, 163 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసి విజయభేరి మోగించింది. ర్యాన్ రికెల్టన్ 21, రోహిత్ శర్మ 26, విల్ జాక్స్ 36, సూర్యకుమార్ యాదవ్ 26, తిలక్ వర్మ 21 (నాటౌట్), కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేశారు. ఆఖర్లో ముంబయి ఇండియన్స్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు కోల్పోయింది. అప్పటికి విజయానికి కావాల్సింది ఒక్క పరుగే. సన్ రైజర్స్ పేసర్ ఎషాన్ మలింగ ఆ ఓవర్లో హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్ (0) లను అవుట్ చేశాడు. అయితే, ఆ తర్వాతి ఓవర్లో తిలక్ వర్మ ఫోర్ కొట్టడంతో ముంబయి విజయం సాధించింది. సన్ రైజర్స్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ 1 వికెట్ తీశారు.

## కాంగ్రెస్ నేతల భాష దారుణంగా ఉంది..

- రాహుల్ గాంధీ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివారని ఆరోపణ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- మోదీ, అమిత్ షా, కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతల ఘాటు వ్యాఖ్యలు...
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్18,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన భాష అత్యంత దారుణమని, అది కేవలం అవమానకరంగానే కాకుండా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగత అభిప్రాయాలు కావని, రాహుల్ గాంధీ స్వయంగా రాసిచ్చిన స్క్రిప్ట్‌ను వారు చదివారని ఆరోపించారు. తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు రాజకీయ దివాలాకోరుతనంతో అవమానకరంగా మాట్లాడారంటూ ఆయన తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోందని అన్నారు. చేసిన వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేస్తాం

- ఐటీ హబ్ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష
- పుప్పాలగూడ పరిసరాల్లోని 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్18,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లోని పుప్పాలగూడ పరిసర ప్రాంతాల్లో 450 ఎకరాలలో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు ఐటీ హబ్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ శాఖ, స్పెషల్ పోలీసు సొసైటీలకు కేటాయించిన భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదివరకే వివిధ సంస్థలకు కేటాయించిన 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే టీజీఐఐసీకి చెందిన 250 ఎకరాల భూమి కూడా ఉందని, ఈ రెండు ప్రాంతాలను కలిపి మొత్తం 450 ఎకరాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్ ద్వారా దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం లేదు...

- ఎంతోమంది నియంతలకు ప్రజలు గుణపాఠం చెప్పారన్న కేటీఆర్
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో మరో ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి విదేశాల్లో జల్సాలు చేస్తుంటే ప్రజలు ఆక్రోశిస్తారని వెల్లడి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్18,(నిజం చెపుతాం) తమకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని ఆయన అన్నారు. ఎందరో నియంతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పూర్తికాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపంద అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారని, నిందిస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో



ప్రజాస్వామిక స్ఫూర్తి అవసరమని హితవు పలికారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

## పాస్టర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ ఫ్రైడే కానుక

- ఏపీలో 8,427 మంది క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనం
- నెలకు రూ. 5,000 చొప్పున విడుదల
- 2024 మే నుంచి నవంబర్ వరకు (7 నెలలు) విడుదల
- ఒక్కొక్కరికి మొత్తం రూ. 35,000 లబ్ది
- నారా లోకేశ్ యువగళం హామీని అమలు చేసిన కూటమి ప్రభుత్వం

అమరావతి,ఏప్రిల్18,(నిజం చెపుతాం) గుడ్ ఫ్రైడే (ఏప్రిల్ 18) పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం శు భవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వేలాది మంది పాస్టర్లకు గౌరవ వేతనం విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 8,427 మంది పాస్టర్లకు ప్రయోజనం చేకూరనుంది. వీరికి నెలకు రూ. 5,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నారు. 2024 మే నెల నుంచి నవంబర్ నెల వరకు, అంటే ఏడు నెలల కాలానికి సంబంధించిన బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## లక్షకు చేరువలో బంగారం ధర..

- ఆకాశాన్నంటుతున్న పసిడి ధరలు
- ప్రయోగశాలల్లో బంగారం తయారీకి శాస్త్రీయంగా రెండు పద్ధతులు
- అవి అణుమార్పిడి, రసాయన/జీవ పద్ధతులు

దేశంలో బంగారం ధరలు చుక్కలనంటుతున్నాయి. పది గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకు చేరువవుతున్న తరుణంలో, సామాన్యులకు బంగారం కొనడం ఒక కలగానే మిగిలిపోతోంది. ఈ నేపథ్యంలో, ప్రయోగశాలలో బంగారాన్ని తయారు చేయగలమా అనే ప్రశ్న ఆసక్తి రేకెత్తిస్తోంది. శతాబ్దాలుగా రసవాదుల ఊహల్లో ఉన్న ఈ ఆలోచన, ఆధునిక విజ్ఞాన శాస్త్రంతో కొంతమేర సాధ్యమైనప్పటికీ, వాణిజ్యపరంగా ఇది ఎంతవరకు విజయవంతమవుతుంది?

# డిండి మండల కేంద్రములో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



డిండి ఏప్రిల్17, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బృందం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నేడు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మన ఊరు మనబడి మన భవిష్యత్తు 2025 -2026 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవి అని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం చిన్నారులనుమట్టిలోమాణిక్యాలుగా తీర్చిదిద్దాయించడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బృందం ఆణిముత్యాల మాటలు మాటలతో త్రికరణ శుద్ధిగా ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రత్యేకతల గురించి వివరించారు

పాఠశాల ప్రత్యేకతలు:

1.సుశిక్షితులైన సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం నాణ్యమైన విద్య

2. ప్రభుత్వం చే ఉచిత పుస్తకాలు రెండు జతలు నోట్ బుక్స్

3. మధ్యాహ్న భోజనం వారికి మూడుసార్లు గుడ్లు పంపిణీ రాగి జావా

4. గ్రంధాలయం ప్రయోగశాలలో నిర్వాహన డిజిటల్ తరగతుల విద్యాబోధన

5. ప్రతి శనివారం క్విజ్ ఉపన్యాసం వ్యాసరచన చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీ నిర్వహణ

6. అన్ని తరగతుల విద్యార్థులకు ఆటలు యోగ ఆసనాలు సంస్కృతిక నైతిక విలువలపై శిక్షణ

7. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చదవడం రాయడంపై ప్రత్యేక శిక్షణ

8. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు అధిక సంఖ్యలో ఉపకార వేతనం అందజేయడం

9. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించుట ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం కలదు

10. మానసిక ఉల్లాసానికి క్రీడలు ప్రగతిని గుర్తించటానికి నిరంతర సమగ్ర మూల్యాంశన

11. ఆరవ తరగతి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతుల నిర్వహణ

12. ఇంగ్లీష్ మీడియం పై ప్రత్యేక శ్రద్ధ

13. ప్రతినెల మూడో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

14. వాట్సాప్ గ్రూప్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ప్రగతి పై సమాచారం.

15. మన ఊరి పిల్లలను మన బడిలోనే చేపిద్దాం అందమైన భవిష్యత్తుకు బాటలు వేద్దాం ఎక్కడికి ఎందుకు దండగ ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగా సర్కారు బడిలోన చదివించండి పిల్లల జీవితాలలో వెలుగును పెంచండి గ్రామాలలో పాఠశాల దేశానికి పట్టుకొమ్మలు అని తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మండల కేంద్రంలో 9 ఏప్రిల్ 2025 నుండి 20 జూన్ 2025 వరకు ప్రతి గడప గడపకు వెళ్లి అడ్మిషన్లకు ఆహ్వానిస్తామని తెలిపారు

నేడు బడిబాట కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు పాపి రెడ్డి, వి తిరుపతయ్య కే ధనమ్మ పి సరోజ ఎం అనిత సత్యనారాయణ బి యాదయ్య విజయ జ్యోతి ఎం సుజాత రాంబాబు ఎం నవనీత తెరిసా లివిన జి వెంకన్న కే సుజాత పావని ఉంది ఖాజా రెహమతుల్లా చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలతో సమావేశం ఏర్పాటు



ఆలేరు ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ నందు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల పథకంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్,ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,ఎంపీవో,గ్రామ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ని లబ్ధిదారుల ఎంపికలో మరియు నిర్మాణంలో భాగస్వామ్యమై అర్హులను ఎంపిక అయ్యేవిధంగా చూసుకోవాలని కోరనైనది.

# నేడే రైతు సోదరులకు అవగాహన సదస్సు



చౌటుప్పల్,ఏప్రిల్17(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిది మందోళ్ళగూడం గ్రామంలో గల భారత్ కంపెనీ వారి ఇండియన్ క్రాప్ ఫెస్టిసైడ్ షాపు వారి ఆధ్వర్యంలో నేటి (శుక్రవారం)ఉదయం 10:00గంటలకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులు మరియు సోదరిమనులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని కంపెనీ యాజమాన్యం విలేకర్లకు పత్రికాప్రకటనలో తెలిపారు.కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరు ఈ సదస్సుకు పెద్ద సంఖ్య లో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.ఈ సదస్సుకు హాజరైన రైతు లందరికి భోజన వసతి ఏర్పాటు చేశామని భరత్ కంపెనీ యాజమాన్యం తెలిపారు. వివరాలకు 9885857474,8919954993,9502813482 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




చౌటుప్పల్,ఏప్రిల్ 17(నిజం చెపుతాం):చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట కోర్టు న్యాయవాది అయిన ఎం.కిషోర్ మీద ప్రైవేటు వ్యక్తుల దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ కోర్టు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి మాట్లాడుతూ.. రోజురోజుకీ న్యాయావాదుల మీద దాడులు పెరిగిపోతున్నాయని,వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్,లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్,లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా,న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,తాడూరి పరమేష్,శ్రీశైలం,కానుగు వెంకటయ్య,గర్దాస్ రాఘవేంద్ర,భరత్ చంద్ర,మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందించిన ఫీల్డ్ అసిస్టెంట్లు




తుర్కపల్లి, ఏప్రిల్ 17(నిజం చెపుతాం) :రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తుర్కపల్లి మండలంలో డిప్యూటీ తహసిల్దార్ కి ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కోశాధికారి జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామాని,ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్ లో కూడా ఎఫ్.టి ఇవ్వాలని 4779 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఇంద్రయ్య, మల్లేష్ , సుజాత, కళ్యాణి, రవి,హుస్సేన్, రాజు, జయలక్ష్మి,భవాని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







ఆలేరు ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో గురువారం నాడు యూకేజీ పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది.ఈ గ్రాడ్యుయేషన్ డే పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయా భార్గవి అధ్యక్షత వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మరియు ప్రత్యేక అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ అనీస్ లు హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు పిల్లలు పుట్టినప్పటి నుండి వారి కోసం ఎంతో శ్రమించి పాఠశాల వయస్సు రాగానే ఏ పాఠశాలలో చేర్పించాలని ఎంతగానో అన్వేషించి వారి బడ్జెట్ ను బట్టి ఆ యొక్క పాఠశాలను ఎంపిక చేర్పిస్తారని,కానీ అంతటితో మీ బాధ్యత పూర్తి కాలేదని ప్రతిరోజు పాఠశాలలో చెప్పే విషయాలని ఇంటికి రాగానే రాపించి చదువుపించాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల భావి భవిష్యత్తుకు పూల బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు.అలాగే చిన్నారులు జే.ఎం.జే ఆకారంలో నిలబడి అందరిని ఆకట్టుకున్నారు.సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





చౌటుప్పల్,ఏప్రిల్17(నిజం చెపుతాం):పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మసీదు గూడెం, నక్కలగూడెం,పెద్ద కొండూరు,చౌటుప్పల్ ఏఎంసీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ,రాళ్లు,రంగు మారిన ధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్ లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ జిరాక్స్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని తెలిపారు.అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ లు కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు.రేపు అనగా 18.04.2025 రోజున ఉదయం 8.00 గంటలకు గుండ్ల బావి,8:30 గంటలకు పంతంగి,9.00 గంటలకు అంకిరెడ్డిగూడెం,10:00 గంటలకు తాళ్ల సింగారం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడతాయని సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.కావున సకాలంలో ఆయా ప్రాంత కొనుగోలు కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతు సోదరులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు ధూర్క కృష్ణ , గుండెబోయిన రూపమ్మమల్లయ్య, ఏఎంసి డైరెక్టర్లు కాటేపల్లి నవీన్,పబ్బు శ్రీకాంత్,గజ్జెల కృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్,గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ లు వాకిటి భూపాల్ రెడ్డి,బద్దం పాండు రెడ్డి,సుర్వి మల్లేష్ గౌడ్, పాశం సంజయ్,గుండు మల్లయ్య,అల్మాస్ పేట కృష్ణ,మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి కొండల్ రెడ్డి,జక్కడి జయేందర్ రెడ్డి,యాస బుచ్చిరెడ్డి, యాస అశోక్ రెడ్డి,బక్క శ్రీనాథ్,కొత్త పర్వతాలు,ఢిల్లీ మాధవరెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ,సుర్కంటి రాంరెడ్డి,ముప్పిడి శ్రీనివాస్,వెలుగ రాజశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కే.భాస్కర్,సందగల్ల విజయా సతీష్ గౌడ్, ఎండి బాబా షరీఫ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, షాదీ ఖానా చైర్మన్ కరీం, రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి, మొగుదాల రమేష్ గౌడ్,దేరపల్లి గోవర్ధన్ రెడ్డి,సుర్కంటి శంకర్ రెడ్డి,ఢిల్లీ శంకర్ రెడ్డి, ఏఈఓ కృష్ణ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే తెలంగాణ ప్రభుత్వానికి నిరసన సెగలు తప్పవు

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం,వెంకంభావి తండా,ఏప్రిల్17,(నిజం చెబుతాం):తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలు నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం వెంకం బావి తండాలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు జరుపుల వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్,మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ రూ.4000/- రూపాయలు ఇస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేయడం లేదని తెలియజేశారు. తీసుకున్న దరఖాస్తులను మండల తహసీల్దార్,కి జిల్లా కలెక్టర్,కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేస్తామని తెలియజేశారు.ఈ బిజెపి నాయకులు వంగరి రఘు,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,హతీరాం,గూడూరు మంజునాథరెడ్డి,మెగావత్ రాజు,జరుపుల కిరణ్,జరుపుల రాహుల్,కరంటోతు సికిందర్,పానుగోతు భూపతి,కరంటోతు సిద్దు,కేలోతు సుమన్,జరుపుల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# భారీగా అక్రమ ఇసుక డంపులు స్వాధీనం

### -ఇసుక అక్రమ రవాణా చేసే కఠిన చర్యలు తహసీల్దార్ అనిత



రాజాపేట,ఏప్రిల్17(నిజంచెపుతాం)అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 300 ట్రాక్టర్ల ఐదు ఇసుక డంపులను రాజాపేటలో గురువారం తహసీల్దార్ అనిత సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని మణికంఠ రైస్ మిల్ లో మరియు పక్కనే ఎలాంటి అనుమతి లేకుండా భారీగా ఇసుక డంపులు ఉన్నాయని తెలిపారు. ఇసుక డంపులను పరిశీలించి ఎలాంటి అనుమతి లేకపోవడంతో సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. నిబంధనల మేరకే ఇసుక కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు ఆర్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెపుతాం)వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.వాత్సల్య క్యాంపస్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంతరాములు గారి చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వాత్సల్య పాలిటెక్నిక్ విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...వాత్సల్య కళాశాల విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉంటారని వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ బ్రాంచ్ లో అన్ని రంగాలలో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఈ వీడ్కోలు సమావేశం ఉద్దేశించి అన్నారు. డిప్లమా ఇన్ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన తర్వాత డైరెక్ట్ సెకండ్ ఇయర్ లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా ఇంజనీరింగ్ సెకండియర్ లో చేరి బీటెక్ కోర్సు పూర్తి చేయవచ్చు అన్నారు. అలాగే డిప్లమా కంప్లీట్ అయిన తర్వాత మంచి ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని చెప్పారు. ప్రతి సంవత్సరము వాత్సల్య కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి క్యాంపస్ సెలక్షన్లలో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆన్ క్యాంపస్ మరియు ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లలో విజేతలుగా ముందుంటున్నారని అన్నారు. విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వివిధ టెక్నికల్ సింపోసీయం లలో పాల్గొనాలని మరియు అలాగే రీసెర్చ్ రంగం వైపు అడుగులు వేయాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది కానీ వాత్సల్య కళాశాల విద్యార్థులలో అన్ని రకాల టాలెంట్లు,సృజనాత్మకత కలిగి ఉన్నారని వాటిని ఇంకా మెరుగుపరుచుకోవాలని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కాలేజీ విద్య పూర్తి అయిన వెంటనే ఉద్యోగాల కల్పనకు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సంతోషం ఫిలిం మ్యాగజైన్ ఎడిటర్ "వైరల్ స్టార్ "సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటిస్తున్న "వీరాభిమాని" సినిమా రచయిత మరియు దర్శకులు దోమకొండ రాంబాబు,ఎడిటింగ్ %డ% గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి వాత్సల్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో వీరాభిమాని సినిమా పోస్టర్ ని వాత్సల్య కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మరియు ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వి రెడ్డి,ఎకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రామాంజనేయులు,నరేందర్ రెడ్డి,వెంకటేష్, శృతి,నర్మదా,నాగ మల్లేష్,కరుణాకర్, భవాని,మనీషా,పరమేశ్వరి,రేఖ,ప్రగతి నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ,శంకర్, స్వాపిక, కావ్య, కల్పన, వీరాభిమాని ఫిలిం డైరెక్టర్ దోమకొండ రాంబాబు,ఎడిటింగ్ %డ% గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి.. పారదర్శకంగా భూభారతి



చింతపల్లి, ఏప్రిల్ 17 నిజం చెపుతాం: ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చింతపల్లి మండలంలో జిల్లాలోని ప్రథమంగా ఈ భూభారతి చట్టం ప్రాజెక్టును ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ భూభారతి చట్టంపై నూతన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చునన్నారు. జూన్ 2 నుండిఆన్లైన్లోభూభారత్ చట్టంపోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపైరైతులు మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుంది అన్నారు.సాదా బైనా మాకు సంబంధించిన అన్నింటి వివరాలు భూభారతి చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన భూముల విషయాలపై చట్టం పారదర్శకంగా పనిచేస్తుందని వారు వివరించారు. దీంతో అన్ని వర్గాలకు సంబంధించిన రైతులకు న్యాయం చేకూరుతుందని వారు వ్యాఖ్యానించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, తాసిల్దార్ రామకాంత్ శర్మ, ఎంపీడీవో సునీత, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు, పిఎసి చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నాగేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ ఎండి అసద్, మండల వ్యవసాయ శాఖ అధికారిశ్రావణ కుమారి, రైతులు పలు శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) భువనగిరి కమిటీల ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెపుతాం)టీయూడబ్ల్యూజే (ఐజేయు)భువనగిరి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు,పోతంశెట్టి కరుణాకర్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఎలిమినేటి జహంగీర్ సమక్షంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యూనియన్ బలోపేతానికి,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు కృషి చేయాలని అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారాన్ని అందుకున్న సీనియర్ జర్నలిస్ట్,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జీవి శ్రీనివాస్(ఈనాడు శీనన్న)ను సత్కరించారు. ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా మరికొండ మల్లేశం,ఉపాధ్యక్షులుగా చింతపండు రాజు,ఎండి.సుజాయుద్దీన్,గుర్రాల శివ,ప్రధాన కార్యదర్శిగా కందుల శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా సోమ రాజిరెడ్డి,గోపే మహేష్,ఎండి.జాకీర్, కోశాధికారి జి.శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా ఎండి.మహమూద్,బి.శ్రీనివాస్ రెడ్డి,ఎండి సలావుద్దీన్,గాయపాక శివకుమార్,ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా పాములపర్తి లక్ష్మీనారాయణ చారి,ఉపాధ్యక్షులుగా ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి,మాదుగుల శంకర్,ఎండి.ముజీబ్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా శ్రీచరణ్,సహాయ కార్యదర్శులుగా మెరుగు అనిల్,కూరెళ్ల శ్రీనివాస చారి,వీరెల్లి రమేష్,కోశాధికారిగా నిమ్మల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కోనేటి చంద్రమౌళి,ఎండి.ఖదీర్, మహంకాళి సురేష్,మోత్కూరు నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి: సట్టు తిరుమలేష్

**-నేడు రాజపేటలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం సమావేశం**

రాజపేట,ఏప్రిల్ 17(నిజంచెపుతాం) బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాజపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ పిలుపునిచ్చారు. ఈనెల 27 వ తేదీన వరంగల్లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ నేపథ్యంలో ఈనెల 18న రాజాపేటలోని చెలిమెడి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిహాజరుకానున్నారని తెలిపారు. మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సంధిల భాస్కర్ గౌడ్,అంకతి సుదర్శన్,ఎర్ర గోకుల జశ్వంత్,బెడిద వీరేశం, కర్ర కర్ణాకర్ రెడ్డి,గంధ మల్ల సురేష్,అంకతి నరసయ్య పాల్గొన్నారు.



# డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

తుర్కపల్లి, ఏప్రిల్ 17(నిజం చెపుతాం) : రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తుర్కపల్లి మండలంలో డిప్యూటీ తహసిల్దార్ కి ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కోశాధికారి జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని,ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్ లో కూడా ఎఫ్.టి ఇవ్వాలని 4779 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఇంద్రయ్య, మల్లేష్ , సుజాత, కళ్యాణి, రవి,హుస్సేన్, రాజు, జయలక్ష్మి,భవాని, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# వెలువర్తి ఐకెపి సెంటర్ ప్రారంభం...

వలిగొండ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు బూడిద సుగుణమ్మ గురువారం ఐకెపి సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన అంజమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉకుర్తి చంద్రయ్య, ఉక్కుర్తి స్వామి, మల్లం సాలయ్య, కల్లూరి చంద్రయ్య, ముత్యాలు, కూచిమల్ల నాగేష్, ఎడవెల్లి బిక్షం, నర్సమ్మ, కల్లూరి శంకరయ్య, ఎడవెల్లి నర్సింహ్, స్వామి, వేముల మణికాంత్ ,గ్రామ పెద్దలు రైతులు, ఎ.పి.యం జాని, సి.సి రవీందర్, వి.ఒ.ఎ కల్లూరి నర్సింహ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


**-జిల్లా పార్టీ కార్యాలయం ఘనంగా స్వగతం పలికారు, వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు - బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**


యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెపుతాం)బీఆర్ఎస్వీ,బి.ఆర్.ఎస్ వై ఆధ్వర్యంలో వేములకొండ నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తున్న వారికి భువనగిరి పట్టణ కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాగతం పలికి అనంతరం రాయగిరి వరకు వారితో పాటు పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, పాక్స్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ జడ్పీటిసి సందెల సుధాకర్,మాజీ మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర, అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,బీఆర్ఎస్వీ,బి.ఆర్.ఎస్.వై వల్లమల్ల కృష్ణ, కడారి స్వామి యాదవ్,బూరుగు నవీన్ గౌడ్,శిగ వెంకట గౌడ్,నాగారం ప్రశాంత్,బలెంల అవినాష్, కృష్ణ,ప్రవీణ్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు దండబోయిన బాలరాజు,పల్లపాటి రవికుమార్,గాజుల నవీన్ గౌడ్, శేషు,దోసపాటి హరీష్,మోతె మనోహర్,కట్కూరి నరేష్,బి.ఆర్.ఎస్.వి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

డిండి,ఏప్రిల్ 17, నిజంచెపుతాం: డిండి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామ స్టేజీ సమీపంలో జడ్చర్ల కోదాడ హైవేపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరుయువకులు మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించి డిండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిపట్టణానికి చెందిన కాసుల అరవిందా చారి (81), చేపూరి కార్తీక్ చారి (35) మంగళవారం బైక్ మీద పని నిమిత్తం దేవరకొండకు వచ్చారు. పనిపూర్తిచేసుకుని రాత్రి తిరిగి కల్వకుర్తికి వెళ్తుండగా... డిండి మండలంఎర్రగుంటపల్లి గ్రామ స్టేజీ సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి పల్లీ కొట్టడంతో కిందపడి పోయారు. ఈప్రమాదంలో అరవింద్ చారి, కార్తీక్చారికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారంతెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాలను దేవరకొండ ప్రభుత్వాస్పత్రికితరలించారు. ఈ ఘటనపై చేపూరి బ్రహ్మచారి తండ్రి చేపూరి వెంకటనరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు" నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.





# భక్తిశ్రద్ధలతో మాతమ్మ పండుగ...

రాజాపేట ఏప్రిల్ 17(నిజంచెపుతాం) మండలంలోని కుర్రారం గ్రామంలో గురువారం మాతమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాతమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతమ్మకు మహిళలు బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమాతరి గంధ మల్ల యాదగిరి, వల్లూరి శివరాములు, మేడి శీను, ఎర్రగుంట యాదగిరి, ఎర్రగుంట ప్రభాకర్, వల్లూరి మహేందర్, ఎర్రగుంట అనిల్, ఎర్రగుంట సునీల్, వల్లూరి సంజీవ, వల్లూరి మహేందర్, ఎర్రగుంట సంజీవ, భూపతి యాదగిరి, మేడి ఆనంద్,ఎర్రగుంట బాల నరసయ్య, ఎర్రగుంట కిషన్, పొకాల ప్రకాశం, వల్లూరి జగన్, వల్లూరి రవీందర్, గంపల ఆంజనేయులు, ఎర్రగుంట మల్లయ్య,ఎర్రగుంట యాదగిరి, జంగిటి ప్రభాకర్, వల్లూరి రామనర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు... నీరటి చంద్రమోహన్



రాజాపేట,ఏప్రిల్17 (నిజంచెపుతాం)కాంగ్రెస్ అంటే అవినీతికి మారుపేరని, ఆ పార్టీ హయాంలో అవినీతి విచ్చలవిడిగా జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు అనేక కుంభకోణాలతో ప్రభుత్వాన్ని నడిపిందని, నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణకు రమ్మంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సిగ్గుండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెలిక్యాప్టర్, 2జి స్పెక్ట్రమ్ కుంభకోణాలు చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కేసులో ఉన్నందుకు పదే పదే ప్రెస్ మీట్ పెట్టి అవినీతి నాయకులను మద్దతుగా భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.కంచ గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటని,సుప్రీంకోర్టు చెట్లను నరకడానికి గల కారణాలపై సమాధానం చెప్పాలన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో గ్యారెంటీల పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదని తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

# మహాలక్ష్మి ట్రేడర్స్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్, సొత్తు స్వాదినం

**- వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతి రావు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17,( నిజం న్యూస్)తేదీ. 8.4.2025 రోజున అర్ధ రాత్రి సమయంలో కేసముద్రం మెయిన్ రోడ్ లోని ఏ మార్ట్ పక్కన గల మహాలక్ష్మి ట్రేడర్స్ కంపెనీలో దొంగతనం జరగగా అట్టి విషయంలో ఈరోజు ఉదయం బోడ మంచ్య తండ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో దొంగతనం చేసిన నేరస్తుడు అగు గుగులోతు నవీన్ సన్నాఫ్ నాందేవ్, 22 సంవత్సరాలు, ఎస్టి లంబాడా ఆర్వో రతిరాం తండ, నెల్లికుదుర్ మండలం అను వ్యక్తిని పట్టుకొని సదరు దొంగ నుండి రూపాయలు ఐదు లక్షల కు పైగా నగదు కొత్త పల్సర్ బైక్, రెండు బంగారం రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకొని అట్టి దొంగను ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.ఇట్టి దొంగతనం విషయంలో ప్రతిభ కనబరిచినటువంటి మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు ని, రూరల్ సీఐ సర్వయ ని, సిసిఎస్ సీఐ హతిరం ని, సి సి ఎస్ ఎస్ఐ



తహేర్ బాబా, కేసముద్రం ఎస్సై మురళీ ధర్ , కరుణాకర్ ఎస్సై గార్లను, రాం చందర్, కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్, అభినందించడం జరిగింది.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవెన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ఇంచార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆయిల్ పామ్,కూరగాయల తోటలలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై రైతులకు అవగాహన



**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.17, (నిజం న్యూస్)గురువారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న బయ్యారం మండలంలోని బయ్యారం, బాలాజిపేట, ఇర్సులాపురం, కమలాపురం తదితర గ్రామాలలోని ఆయిల్ పామ్ తోటలను, మామిడి తోటలను, కూరగాయల పంటలను సందర్శించి రైతులకు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి నికర ఆదాయం పొందాలని, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు: ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో, మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలి. జనుము పూత కు వచ్చిన వెను వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూ వేయాలన్నారు. ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలన్నారు.వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150–165 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరుపక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల నీటి సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలన్నారు.మూడేళ్ల లోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లేషన్ సాధనంతో (రెండు సార్లు) తొలగించాలన్నారు. అవసరం మేరకు మాత్రమే (అన్ని చెట్టు కాకుండా) ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించాలి. చెలపు లేదా వృధాగా పచ్చి ఆకులను నరక రాదన్నారు.ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలు వేసినట్లయితే, ఆయిల్ పామ్ తో పాటు అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలన్నారు.ఆయిల్ పామ్ రైతులు, రైతు డైరీలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను రైతు డైరీలో నమోదు చేయాలన్నారుఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన ఆయిల్ పామ్ ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను మరియు ఖాళీ ఆయిల్ పామ్ గెలలను, పాదుల్లో మల్చింగ్ గా పరచాలన్నారు. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను, అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలన్నారు ఎదిగిన ఆయిల్ పామ్ తోటలకు, నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డిఎపి, 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను, 1 కేజీ బోరాక్స్ ను విడి విడి గా, నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వలన సమయం మరియు ఎరువులపై ఖర్చు కూడా ఆదా చేయవచ్చన్నారు.పండ్ల తోటలు మరియు కూరగాయల తోటలలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు: మామిడి, జామ, నిమ్మ, సపోటా, సీతాఫల్, పనస, నేరేడు, అవకాడో మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయుట. అంతర పంటల సాగు. వర్మి కంపోస్ట్ వాడకం. లేత చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.డ్రాగన్ ఫ్రూట్ మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇచ్చుట. క్లే నీరును పిచికారి చేయుట. చెట్లను విడివిడిగా షేడ్ నెట్ తో కప్పాలన్నారు.అరటి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలన్నారు. బొప్పాయి మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, లేత తోటల చుట్టూ జీలుగ, జనుము, అవిసె విత్తుకునుట, కాయలకు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, క్లే నీరును పిచికారి చేయాలని. కూరగాయలు, పువ్వు మల్చింగ్, బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలని, షేడ్ నెట్ లో సాగు చేయాలని, మల్బరీ మల్చింగ్ బిందు సేద్యం ద్వారా నీరు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారితో పాటు రైతులు వనవాసం అప్పా రెడ్డి, వనవాసం లక్ష్మా రెడ్డి, అంగోతు శ్రీకాంత్ ఆయిల్ ఫెడ్ మానిటరింగ్ అధికారి బి. కరుణాకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు జి. చంద్రప్రకాశ్, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం మన సామాజిక భాధ్యత

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న**



మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, ఏప్రిల్ 17, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని 23వ వార్డులో నివాసముంటున్న కొమిరె ఉప్పలయ్య సుభద్ర దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివాహ వ్యవస్థ కుటుంబ జీవితం సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు శ్రీ కళ్లెం వీరారెడ్డి అధ్యక్షత వహించగా సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి ప్రజా హృదయం వ్యవస్థాపకులు దైదా వెంకన్న హాజరై ప్రసంగించారు. కుటుంబ విలువలు పతనమవుతున్న వేళ మూడు దశాబ్దాల వైవాహిక జీవితంలో ఎక్కువ సమయం సామాజిక సేవ అందిస్తున్న శ్రీ కొమిరె ఉప్పలయ్య సుభద్ర దంపతులు భావితరాలకు ఆదర్శమని , సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి మాట్లాడుతూ తరతరాలుగా భారతదేశం కుటుంబ వ్యవస్థను ప్రపంచానికి ఆదర్శంగా కొనసాగిస్తున్నదని భగత్ సింగ్ దేశభక్తి , ఆయన ఆలోచనలు ఆశయాలు స్ఫూర్తితో కొనసాగుతున్న భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజా హృదయం స్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మాట్లాడుతూ "ఉప్పలయ్య%ం% సుభద్ర దంపతులకు మొక్కను కానుకగా అందజేస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకొరకు ఇటువంటి వేడుకల సందర్భంగా మొక్క ఇవ్వడం ఒక మంచి అర్థవంతమైన ఆలోచన అనీ మొక్క ఇవ్వడం ద్వారా దంపతులకు ఒక కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఒక శుభప్రదమైన ప్రారంభం లభిస్తుందనీ, ఇది కేవలం ఒక కానుక మాత్రమే కాదు, ఇది కొత్త జీవితం యొక్క పెరుగుదల అభివృద్ధికి ఒక గుర్తు అని ,మొక్కలు పెరుగుదల అభివృద్ధిని సూచిస్తాయి. వివాహ వార్షికోత్సవ కానుకగా మొక్క ఇవ్వడం ద్వారా దంపతులకు ప్రేమ బలమైన అనుబంధాన్ని ఏర్పరుచుకొంటారనిమొక్కలు సుదీర్ఘమైన సంబంధాలను సూచిస్తాయి. దంపతులు వారి సంబంధం సుదీర్ఘంగా సుఖంగా ఉండాలని మొక్కలు సూచిస్తాయి. మొక్కలు ప్రకృతితో అనుసంధానించడానికి ఒక మార్గంగా దంపతులు ప్రకృతితో అనుసంధానించడానికి మరియు దానిని గౌరవించడానికి మొక్కలు సూచికగా ఉంటాయని అన్నింటికీ మించి పర్యావరణాన్ని కాపాడే మొక్కలు పెంచడం, వాటిని కానుకగా ఇవ్వటం అందరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి తండా సదానందం, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ గౌరవ సలహాదారులు ఎరుపుల వీరస్వామి , సంఘమిత్ర సభ్యులు దోసపాటి మల్లయ్య కుక్కల ఉప్పలయ్య చాగంటి ప్రభాకర్ బండ ఆశయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం





**- అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.**

**- భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ నందు అగ్నిమాపక వారోత్సవాలు



మహబూబాబాద్ పట్టణ రిపోర్టర్, ఏప్రిల్ 17, (నిజం న్యూస్)అగ్నిమాపక వారోత్సవంలోని భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని హెచ్ పి గ్యాస్ ఆఫీస్ నందు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్యాస్ అగ్నిప్రమాదాలు జరిగితే ఏవిధంగా గ్యాస్ ప్రమాదాలు ఆర్పాలి అనే దానిపై మాక్ డ్రిల్ చూపించడం జరిగింది. ప్రస్తుతం వేసవికాలం కాబట్టి ప్రజలు అగ్ని ప్రమాదాలపై నిర్లక్ష్యం వాయించకుండా అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి సంక్రాంతి శ్రీనాథ్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ కేంద్ర అధికారి బి కృష్ణ కే రవీందర్ లీడింగ్ ఫైర్ మాన్ జీవన్,బాలు , ఎండి షఫీ రమేష్ హెచ్.పీ గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రాష్ట్ర డిజిపి జిల్లా ఎస్పీలతో నేరాలపై రివ్యూ సమావేశం






**- పోలీస్ కమిషనరేట్ల పోలీసు అధికారులతో, జిల్లా ఎస్పీలతో నేరాలపై వ్యూ సమావేశం నిర్వహించిన రాష్ట్ర డిజిపి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా ఈ రోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు, నేరాల నియంత్రణ , శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ , రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తీగా నియంత్రించాలని , అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని, అవసరం ఐతే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ సీడ్స్ తో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘా తో పాటు తనిఖీలు నిర్వహించాలని మరియు నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని , ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను, పోలీస్ మాన్ పవర్ ఉపయోగించుకోవాలని అన్నారు. రైటర్స్ , సి సి టి ఎన్ ఎస్, రిసెప్షన్, సి డి ఓ ఎస్ కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్హెచ్ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతిభద్రతలనుఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియా లో ఎల్లప్పుడూ నిఘా ఉంచాలని, గ్రామ లలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళ ల పై జరిగే నేరాలు, వేధింపుల పై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ లు అడిన, ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా ,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికీ ప్రోత్సాహకాలు అందించారు. ఈసమావేశంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, డి సి ఆర్ బి డిఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్.బి, డి సి ఆర్ బి, ఐటీ సెల్ ఇన్స్పెక్టరలు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల సీఐలు, ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి...


**- సలగల రాజశేఖర్ బాబు.**



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బావుడా చైర్మన్ శ్రీ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి అనేటువంటి ఒక పెద్ద మనిషి తిరుమల తిరుపతి దేవస్థానంలో చనిపోయినటువంటి ఆవుల సంఖ్యను గురించి అబూత కల్పనలు చెబుతూ అసత్య ప్రచారం చేస్తూ దానికి ఒక రకమైన మత కుల రంగును అంటగట్టే దాని కొరకు ఒక దుర్మార్గమైనటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాడు. వాస్తవానికి నాస్తికుడని ప్రకటించుకున్నటువంటి భూమన కరుణాకర్ రెడ్డి ని గత వైసిపి ప్రభుత్వం టిటిడి ఛైర్మన్ గా నియమించడమే ఒక పెద్ద నేరం పాపం అని నేను భావిస్తున్నాను. అదే కరుణాకర్ రెడ్డి వాళ్లు చేసినటువంటి వాళ్ళ పార్టీ చేసినటువంటి వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరిపినటువంటి అకృత్యాలకు వ్యతిరేకంగా అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజా హింస పాలనకు వ్యతిరేకంగా నియంత పాలనకు వ్యతిరేకంగా మరి ఎన్ని రకాలైనటువంటి దుర్మార్గాలు ఆకృత్యాలు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని చేయవచ్చు అన్ని రకాలైనటువంటి ఆకృత్యాలు చేసినటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఏకపక్షంగా తిరస్కరించి ,151స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజార్చినటువంటి సత్యాన్ని వాళ్లు మర్చిపోయి వాళ్ళ యొక్క దుర్మార్గమైనటువంటి పరిపాలన గురించి పురాలోచన చేసుకోవలసినటువంటి వాస్తవాన్ని మరిచిపోయి ప్రజలు ఎందుకు తిరస్కరించారు అని ఆత్మ పరిశీలన చేసుకోవలసినటువంటి విషయాన్ని మర్చిపోయి ఎదుటి వాడి మీద గద్దేసి అధికారంలోకి రావాలని దుర్మార్గం అయినటువంటి ఆలోచన ఇప్పటివరకు కూడాను వాళ్లలో నుంచి వీడకపోవడం చాలా దురదృష్టకరం. అదృష్టం కొద్ది వైసిపి అనేటువంటి ఒక రాజకీయ పార్టీ రాష్ట్రంలో మనుగణ సాగించటం అనేది చాలా దుర్మార్గమైనటువంటి విషయం గతంలో నాయకుడికి అత్యంత సన్నిహితంగా ఉన్నటువంటి శ్రీ కరుణాకర్ రెడ్డి తన కోల్పోయినటువంటి ప్రాబల్యాన్ని నాయకుడు దగ్గర తిరిగి సంపాదించుకునే దానికోసం ఇంత నీచానికి దిగజారాల్చినటువంటి అవసరం లేదు దయచేసి ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోండి. పుట్టినటువంటి ప్రతివాడు సరిపోక తప్పదు మూగజీవాలు అక్కడున్నటువంటి పరిస్థితుల్లో యావరేజ్న గత ఎన్ని సంవత్సరాల నుంచి మన యావరేజ్ చేసుకున్న నెలకి ఒక పది జీవాలు సరిపోతా ఉన్నాయనేది జగమెరిగినటువంటి సత్యం అది ఏ ప్రభుత్వం టిటిడి చైర్మన్గా ఎవరైనా ఉండనివ్వండి దానికి మతపు రంగు లేదా మరొక కొరకు రంగు మరొక రంగు పులిమి రాజకీయ లబ్ది పొందాలని చేసేటువంటి కరుణాకర్ రెడ్డి దుర్మార్గమైనటువంటి ప్రయత్నాన్ని నేను ఖండిస్తా ఉన్నా. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని నాస్తికుడు అయినటువంటి నీవు నల్లరాయి అక్కడ ఉన్నది ఆ నల్ల రాయికి శక్తి ఏముంది ఇప్పుడు నేను వెళ్లి చెప్పులు విసురుతాను చెప్పిన ప్రకటన చేసినటువంటి నీవు నీ నాయకుడి మెప్పు పొందడం కోసం ఆయనతో శభాష్ జరిపించుకో దానికోసం ఓవర్ నైట్ భక్తుడు అయిపోయి కుల మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం కడుక్కోవడానికి చేసేటువంటి ప్రయత్నాన్ని మనస్పూర్తిగా ఖండిస్తూ ఇప్పటికైనా ఇటువంటి దుర్మార్గం అయినటువంటి ఆలోచనలను మానుకొని ప్రజాహితమైనటువంటి కార్యక్రమాలకు మీరు కనీసం నాంది పలుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు,ఫరీద్ మస్తాన్,మదపాటి ఆంద్రెయ,గుడిపల్లి సాంబశివరావు, యలమంద, పరిస రమేష్ గౌడ్, నాగరాజు, రాఘవేంద్ర, ప్రసాద్, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# మైకు చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు

**- కావూరి శ్రీనివాసరెడ్డి**



బాపట్ల ( నిజం చెపుతాం) మైకు చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి మాజీ %ఎశ్రీఖ% కోన రఘుపతి నీ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 27 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారి పై విమర్శిలు చేయడం మానుకొని మీ పార్టీకి దూరమైన ఓటర్లను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నించి పార్టీని బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దేశం కోసం అసువులు బాసిన జస్వంత్ రెడ్డి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేయనీయకుండా అడ్డుకున్న ఘనత మీకే దక్కుతుందని అన్నారు. రెడ్డి సామాజిక వర్గాన్ని నియోజకవర్గంలో అణచివేయడానికి పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. బాపట్ల మండలం ఓసి అయితే ఎస్టీ చేయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం 9 సంవత్సరాలు కష్టపడి పని చేశారని అటువంటి వ్యక్తికి ప్రజలు పట్టం కట్టారని ఈ విజయం కూటమి విజయమని అన్నారు. ఓడిపోయామని ఈర్షతో ఏదేదో మాట్లాడితే కుదరదని అన్నారు. మైక్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చప్పట్లు వస్తున్నాయని అనుకుంటే సరికాదని తమ వద్ద కూడా మాట్లాడే వక్తలు ఉన్నారన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. ఎండిఓ కార్యాలయాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే కూలదోసి ఇప్పటివరకు కూడా నిర్మించలేదన్న విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పై ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రెస్మిట్ పెట్టీ మాట్లాడటం కార్యకర్తలతో మాట్లాడించడం చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానికొండ దయా బాబు,బడుగు నాగభూషణం, పసుమర్తి యలమంద, శీలం శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఔట్సోర్సింగ్ కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలి


**- స్కావెంజర్స్ ను ప్రభుత్వం సన్మానిస్తూ వారికి రిటైన్మెంట్ బెనిఫిట్స్ అన్ని వర్తింప చేయాలి**

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్.**



కాకినాడ, ఏప్రిల్ 17 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ సామర్లకోట కమిటీ ప్రధాన కార్యదర్శి కశిం కోట కిషోర్ అధ్యక్షతన స్థానిక సామర్లకోట పురపాలక సంఘం ఎదుట పురపాలక పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఉదయం నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, పట్టణ ఏఐటియుసి నాయకులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ హాజరయ్యారు. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వర్తింప చేయాలని, రిటైర్మెంట్ పేరుతో కార్మికుల నుండి విధుల నుండి తొలగిస్తున్నారని తొలగించడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడుతుందని, జనాభా కనుగొనంగా తగు సిబ్బంది లేనందున పారిశుధ్యం కుంటిబడుతుందని, డిప్యూటేషన్ పేరుతో నియమించిన సిబ్బందిలను ఆఫీసులలో, రాజకీయ నాయకులు ఇంట్లో తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారని, దీనివల్ల కార్మికుల కొరత ఏర్పడుతుందని ఈ పని భారాన్ని ఇతర కార్మికులపై మోపి ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాల సెక్రటరీలు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, ఇవి తక్షణమే మానుకోవాలని, డిప్యూటీషన్ పేరున ఉన్న సిబ్బందిచే పాశుధ్య పనులు చేయించడం లేదా జనాభా కనుగొనంగా సిబ్బంది పెంచడం మా ప్రజా ప్రతినిధులు పురపాలక సంఘం పనులు పై దృష్టి సారించాలని పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్కావెంజర్స్ ను ప్రభుత్వం ఆధ్వర్యంలో వారిని సన్మానించాలని, వారికి పూర్తిస్థాయిలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని వర్తింపచేయాలని, ప్రభుత్వం చిత్తుచిద్ధితో వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రసాద్ అన్నారు. పెద్దిరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు 60 సంవత్సరాల పాటు దుర్భరమైన జీవితాలు గడిపారని, వారి సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం వారిని గుర్తించాలని, ప్రమాదకరమైన కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని మరిచిపోవద్దని, వారిని ప్రభుత్వం గుర్తించి వారసత్వపు పనులు అప్పగించాలని, రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పారిశుధ్య కార్మికుల పట్ల రాజకీయ కక్ష సాధింపు వేధింపులు కార్మికుల పట్ల మానుకోవాలని ఆయన అన్నారు. కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికాకుండానే కార్మికులపై వేటు ప్రారంభించిందని ఆయన మండిపడ్డారు. పారిశుధ్య కార్మికులపై ఈ ప్రభావం చూపిస్తున్నారని, ఔట్సోర్సింగ్ కార్మికులను రిటైర్మెంట్ పేరుతో విధుల నుండి తొలగిస్తూ వారిని ఇంటికిపంపే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు, కార్మికులు ఎన్నుకున్నందుకు ప్రభుత్వము వంకర బుద్ధి బయట పడుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం పునరఆలోచన చేసి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఆప్కాస్ ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ తక్షణమే పర్మిట్ చేయాలని, కార్మిక ఉద్యమాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ గారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బొత్స శ్రీను, మల్లిపూడి లక్ష్మి, మిరియాల పెద్ద, చెన్న వెంకటేశ్వర్లు, చిడతా వరలక్ష్మి, కసింకోట ఆనందరావు, సింగంపల్లి అప్పారావు,బంగారు వెంకన్న, తాతపూడి శ్రీనివాసరావు, గుడుపు దుర్గాప్రసాద్ నాగాళ్ల బంగారాజు, చింతల లావరాజు, సింగంపల్లి అనంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ప్రోత్సాహక జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో... బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల (నిజం చెపుతాం ) పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు, అనుమతులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహక జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.పరిశ్రమలతో ఉత్పాదకత, ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరులు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. అవసరమైన వనరులు సమకూర్చడం, అనుమతులకు సహకరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పలు సూచనలు చేశారు. పరిశ్రమల స్థాపనకు ఇటీవల సింగిల్ డెస్క్ విధానంలో 189 దరఖాస్తులురాగా, అందులో 171 దరఖాస్తులు అనుమతులు పొందాయన్నారు. పి ఎం ఈ జిపి పథకం కింద 56 యూనిట్లు స్థాపించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రూ.1.53 కోట్ల నిధులతో యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా 65 యూనిట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. లక్ష్యానికి మించి రుణాలు ఇచ్చామని, రూ.2.13 కోట్ల నిధులు వెచ్చించినట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకానికి జిల్లా నుంచి 38 వేల 446 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించిన తదుపరి అందులో 4,765 దరఖాస్తులను కేంద్రానికి పంపామన్నారు. 2,916 దరఖాస్తులకు అనుమతులు లభించాయన్నారు. గతంలో పరిశ్రమల స్థాపించి మనుగడ సాగిస్తున్న 41 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ.3.0 కోట్ల నిధులు రాయితీ కల్పించాలని ప్రతిపాదిస్తూ జిల్లా కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఫ్యాప్సా కార్యదర్శి భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర...

కాకినాడ, ఏప్రిల్ 17 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అమరావతి సచివాలయం సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ కు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, ఎంఎస్ఎమ్ఈల సర్వే, నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ కె.విజయానంద్ చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి.ప్రసాద్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# 19న ప్రతి గ్రామంలోను స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

కాకినాడ, ఏప్రిల్ 17 (నిజం ప్రతినిధి):జిల్లాలో ఈ నెల 19 వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమపై జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ టేలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారము - స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారుస్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం కు సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు చేయించి శనివారం రోజున ఏ కార్యక్రమం ఏ ప్రదేశాలలో నిర్వహిచబడుతుందో తెలియజేసి అందరూ పాల్గొనేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ - వేస్టు కు స్టాల్ ద్వార సేకరణ చేస్తున్నట్లు ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపరచడం చేయవలెను. కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్స్, ఐటీ ఇన్ ప్రాస్ట్రక్చర్స్, టేబుల్స్, రాక్స్ ఎక్స్ట్రా శుభ్రం చేసి, ఫైల్స్ చక్కగా సర్దుకోవాలని సూచించారు. అన్ని కార్యాలయాలలో ఈ-వేస్టు కుసంబంధించిన వస్తువులను సేకరించి ఒక చోట అనగా కియోస్క్, కలెక్షన్ డ్రం లేదా బాక్సును ఏర్పాటు చేసి నిల్వ చేయాలన్నారు. అన్ని మేజర్ మరియు హెడ్ క్వార్టర్ గ్రామ పంచాయతీ లలో కిస్క్, స్టాల్స్ ఏర్పాటు చేసి అన్ని కార్యాలయాలు, సంస్థలు మరియు ప్రజల నుండి ఈ -వేస్టు ను సేకరించాలన్నారు.

# ఎస్ఎఫ్ఐ 5వ మహా సభలను విజయవంతం చేయండి

**- గోడ పత్రిక ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు:**




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 17, (నిజం చెపుతాం)ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ అన్నారు గురువారం రోజున జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ జిల్లా కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25, 26, 27, తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పెండింగ్లో ఉన్న దాదాపు 8వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక పోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారని, రాష్ట్రానికి ఇప్పటి వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని, ఈ మహా సభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సామల్ల సాయి భరత్, కడారీ శివ, నాయకులు శ్రీధర్, రాబిన్సన్, సాయి, చరణ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పరామర్శ





తంగళ్లపల్లి, ఏప్రిల్17, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సాయుధ పోరాట యోధుడు, కామ్రేడ్ దివంగత సింగిరెడ్డి భూపతి రెడ్డి కూతురు బద్దం సత్తవ్వ కొన్ని రోజుల క్రితం మరణించచగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు కూర అంజిరెడ్డి తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు, ఈ సంధర్భంగా సింగిరెడ్డి భూపతి రెడ్డి చేసిన పోరాటాలను త్యాగాలను స్మరిస్తూ బద్దం సత్తవ్వకు నివాళాలు అర్పించిన నాయకులు. పరామర్శించిన వారిలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకుడు పడిగెల రాజు, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరు రామా గౌడ్, మిట్టపెల్లి రాం రెడ్డి తదితరులు ఉన్నారు.

# నర్సింహులపల్లిలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్




తంగళ్లపల్లి ఏప్రిల్ 17, (నిజం చెపుతాం)తంగలపల్లి మండల నరసింహులపల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిరిసిల్ల వారు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ గురించి, చిరుధాన్యాలు రోజు వారి నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించుకోవాలి ఏ విధమైన ఆహారం తీసుకోవాలి అనేది, 1000 రోజుల ప్రాముఖ్యత గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీ లక్ష్మీ రాజం, సిడిపిఒ శ్రీమతి ఉమా రాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ హిందూజా, డాక్టర్ సంపత్, డాక్టర్ మాధవి, సూపర్వైజర్ సుస్మిత, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇల్లంతకుంట ఏప్రిల్ 17(నిజం చెపుతాం )ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో 2007-08 .విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గురువారం శేషాద్రి గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటు పాఠశాలలో గడిపిన తమ జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాన బాబు,చేరాల తిరుపతి,రాకం సుమన్,మ్యాకాల ఐలయ్య,పూర్వ విద్యార్థులు నరేష్,రమేష్,మనోజ్,సందీప్,ఇమ్రాన్,వెంకటేష్,తిరుపతి, బాబు,ఉమ,స్వాతి,ప్రణిత,జ్యోతి,మౌనిక,మంజుల,మౌనిక,రమణి,శ్రీలత,అనిత,పాల్గొన్నారు.

# అందరికీ సమానత్వ హక్కులు - కాంగ్రెస్ పార్టీ పిలుపు...




**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్**

వెల్దండ (నిజం చెపుతాం) ఏప్రిల్ 17 కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం బొల్లంపల్లి,చల్లపల్లి మరియు బండోనిపల్లి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు మరియు జై బాపు - బాపూజీ చేసిన సేవలు, జై అంబేద్కర్ - అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై వివరణ, జై సంవిధాన్- అందరికీ సమానత్వం హక్కులు కొరకు కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పొలము లేని కూలీలకు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు భరోసా, ఎకరాకు 12 వేలు , ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఉచిత కరెంటు, 500 కె గ్యాస్ సిలిండర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 55 వేల ఉద్యోగాలు, గ్రామాలలో సిసి రోడ్లు, కొత్తగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, సన్న బియ్యంతో పాటు పేదల ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు అని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్, శంకరయ్య, తక్కెళ్ళపల్లి శేఖర్, జిల్లా సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, చంద్రశేఖర్,ప్రసాద్, రాణి,బ్రహ్మచారి, వినోద్, శేఖర్ రెడ్డి,రామాంజనేయులు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు..





**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు.చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు.రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు.విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్,ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)పెద్దమందడి మండల కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి స్వప్న అనే దళితకుటుంబానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటిని సందర్శించి, వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్న బియ్యంను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ సరస్వతి, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మిల్లర్లు ఎఫ్ .సి.ఐకి ఇవ్వాల్సిన ధాన్యం క్లియర్ చెయ్యాలి

**- బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే మిల్లర్లకే యాసంగి వరి ధాన్యం కేటాయించాలి**
**- వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు.**
**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)యాసంగి వరి ధాన్యం కొనుగోలు, సి.యం.ఆర్. అప్పగింత పై గురువారం అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు.మిల్లర్లు ఎఫ్ .సి.ఐ కి ఇవ్వాల్సిన సి.యం.ఆర్ ధాన్యం అప్పగింత పై ప్రత్యేక దృష్టి సారించాలని త్వరితగతిన అప్పగింత పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలలో నిర్దేశించుకున్న మేరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు.డిఫాల్ట్ మిల్లర్లు, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించేది లేదని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 481 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఇందులో 379 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 95 కొనుగోలు కేంద్రాల ద్వారా 2500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 800 మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాముల్లో నిల్వ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 178 మిల్లులు ఉండగా చాలా వరకు డిఫాల్ట్ అయి కేసులు నమోదు చేసి ఉన్నాయని తెలిపారు.యాసంగి ధాన్యం కేటాయించేందుకు ప్రస్తుతం 11 మిల్లులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇంకా బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లకు సైతం ఎఫ్ .సి.ఐ కి ఇవ్వాల్సిన పాత బకాయిలు క్లియర్ చేసి బ్యాంక్ గ్యారంటీ ఇస్తే ధాన్యం కేటాయిస్తామని మిల్లర్లకు మరో అవకాశం కల్పించినట్లు తెలియజేశారు.ఏప్రిల్ నెల చివరి నుంచి జిల్లాలో వరి కోతలు అధికమవుతాయి తెలియజేశారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఆర్డిఒ పి.డి ఉమాదేవి, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, సివిల్ సప్లై డి.యం. జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ సభ్య సామూహిక భవనం సందర్శన


**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించిన సర్వ సభ్య సామూహిక భవనాన్ని వేగంగా వాడుక లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేసి వెంటనే అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఘనపూర్ పి ఎ సీ ఎస్ ఛైర్మన్, డి వై ఎస్ ఓ సుదీర్ రెడ్డి, తహసీల్దార్ సద్గుణ, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్,30 నాటికి ఎల్.ఆర్.ఎస్ గడువు...





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఎల్.ఆర్.ఎస్ పురోగతి పై కలెక్టర్లతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ గడువు ఏప్రిల్ , 30 వరకు పొడిగించడం జరిగిందని అదేవిధంగా 25 శాతం రాయితీ సైతం ఇస్తున్నందున పెండింగ్ లో ఉన్న కచ్చా లే అవుట్లు, ప్లాట్లు ఎల్.ఆర్ ఎస్ కట్టించి రెగ్యులరైజ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ వందపర్తి జిల్లాలో 48,423 దరఖాస్తులకు గాను 38,726 మందికి ఫీజు చెల్లించాల్సిన సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ఫోన్ చేసి సమాచారం ఇచ్చేందుకు 55 మంది మున్సిపల్ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 7405 మంది తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు రూ . 9.28 కోట్లు ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. 3602 ప్లాట్లకు క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వు కాపీలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు.శనివారం మరోసారి డాక్యుమెంటేషన్ చేసే వారిని, లే అవుట్ ప్లానర్ లతో మున్సిపల్ కమిషనర్లు సమావేశం నిర్వహించి ఏప్రిల్ 30 గడువు లోగా అత్యధిక శాతం కచ్చా లే అవుట్లు, ప్లాట్లను క్రమ బద్ధికరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పండి...

**- సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి**
**- వనపర్తి జిల్లాలో శుభాకార్యాలలో, మతపరమైన ఊరేగింపుల్లో,డీజే నిషేధం**
**- జిల్లాలోని డీజే యజమానులకు అవగాహన నిర్వహించిన ఎస్పీ.**
**- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)ప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలనిచిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని మండలాల డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి నిర్వాహకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... అధిక శబ్ద తీవ్రత గల డిజె సౌండ్ సిస్టమ్ ను పెళ్ళిళ్ళు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు





అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్దంగా జరగాల్సిన పెళ్ళిళ్ళు శుభకార్యాలలో కూడా డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు.డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో ఊరేగింపుల్లో డిజె సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ మరియు బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బి.ఎన్.ఎస్ ) 223, 280, 292, 293, 324, బి ఎన్ ఎస్ ఎస్152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు..ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఎలక్ట్రానిక్ సౌండ్ సిస్టమ్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు .

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా మోడీ





**- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూడలేకే అక్రమ కేసులు నమోదు**
**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పాల్గొని మాట్లాడారు.ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ పై కక్ష దింపు చర్యలు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లును ఛార్జిషీట్ నుండి తొలగించాలి



**- సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధ్యారపోగు వెంకటేష్..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా నేడు ఈ.డి కార్యాలయం ముందు నిరసనలు ధర్నాలు చేయాలని టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్రంలో ధర్నాలో పాల్గొని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది.టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూ టీపీసీసీ పిలుపు మేరకు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా ప్రియతమ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఖిల్లా ఘనపురం మండలం కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ధర్నా చేయడం జరిగింది.రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక మా పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అని అన్నారు.బిజెపి ప్రభుత్వం,నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారు.స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారు.నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ నుండి తొలగించాలని వనపర్తి జిల్లా సోషల్ మీడియా విభాగం నుండి డిమాండ్ చేస్తున్నాను.

# భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు..

**- స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉ ంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి





చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు. రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కుల రికార్డు - 2025 చట్టాన్ని కొత్తగా తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ రైతులతో పాటు అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. చట్టం తో పాటు, రూల్స్ కూడా ఒకేసారి అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా భూముల సక్సేషన్ విషయంలో 30 రోజుల గడువు పెట్టి వేగంగా పరిష్కారం అయ్యే విధంగా వెసులుబాటు కలగనుందన్నారు. భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**- స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు.గురువారం గోపాల్పేట, రేవల్లి,ఏదుల,మండల కేంద్రాలలో ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్వహణకు సంబంధించిన సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, సేదతీరెందుకు నీడ సౌకర్యం,గన్ని బ్యాగుల సౌకర్యం ఉ ండేలా చూడాలని తేమ నిర్ధారణ విషయంలో అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యమిక్రయించిన అన్నదాతలకు అందుకు సంబంధించిన డబ్బులను వారి ఖాతాల్లో వెంటనే జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో మొత్తం 414 కేంద్రాల ఏర్పాటుకు గాను నేటికీ 318 కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులు ఆవేదన చెందరాదని చివరి గింజ వరకు ధాన్యాన్ని కొంటామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మని మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలారెడ్డి, శివన్న, చంద్రయ్య, కొంకి వెంకటేష్, ధీరమల్లు, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, సురేష్ గౌడ్, సురేందర్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నారాయణరెడ్డి కరుణాకర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, జానకి రాములు, రమేషు, యాదగిరి, గోపాల్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ బాలికల వసతి గృహంలో రికార్డుల పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధవ్



తుంగతుర్తి ఏప్రిల్ 17 నిజం చెపుతాం తుంగతుర్తి ఎస్సీ బాలికల వసతి గృహం పై ఏసీబీ అధికారులు దాడి చేసిన సంఘటన విధితమే దీనితో జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ వేణుమాధవ్ శుక్రవారం అకస్మాత్తుగా బాలికల వసతి గృహాన్ని సందర్శించి, వార్డెన్ మార్తమ్మ తో కలిసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులో రాసిన విద్యార్థుల కన్నా ఎక్కువ మంది ఉన్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వసతి గృహంలోని గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. రికార్డులు జరిగిన సంఘటన పై జిల్లా కలెక్టర్ తన నివేదికను పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డి ఈ లత , తాసిల్దార్ దయానంద్ రెవెన్యూ అధికారులు అంజయ్య శ్రీనివాస్ సిబ్బంది, పాల్గొన్నారు

## కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై వున్న టోల్ గేట్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ కి వినతి పత్రం అందజేసిన.**

**- స్వచ్ఛంద సామాజిక కార్యకర్త యారవ సురేష్ .**



నేరేడుచర్ల ఏప్రిల్ 17(నిజం చెపుతాం న్యూస్):సూర్యాపేట జిల్లా కలెక్టర్ నమస్కరించుకొని వ్రాసుకొను మనవి ఏమనగా! టోల్ గేట్ యాజమాన్యం వారు వారి ఇష్టారీతిన వ్యవహరించుచున్న దాని గురించి నేరేడుచర్ల, పట్టణం,మండల పరిసర గ్రామాల ప్రజలము సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి మనవి చేయునది ఏమనగా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామశివారులో క్రొత్తగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ 20 కిలోమీటర్ల పరిధిలో టోల్ గేట్ రుసుము లేదని చెప్పి, నేరేడుచర్ల మండల కేంద్రానికి 6 కిలోమీటర్ల దూరములో ఉన్న నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వారు మిర్యాలగూడకు నిత్యం రాకపోకలు జరపడం వలన 85 రూపాయలు టోల్ గేట్ రుసుము వసూలు చేస్తున్నారు. గతములో ఉన్న టోల్ గేట్ యాజమాన్యం వారు మా నేరేడుచర్ల వాహనదారులకు ఉచితంగా రాకపోకలు జరుపుకొనే వెసులుబాటు కల్పించినారు. అదే విధంగా ఇప్పుడు క్రొత్తగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ యాజమాన్యం వారు అఖిలపక్షం ఆధ్వర్యములో నిర్వహించిన సమావేశానికి వచ్చి, సంబంధిత అధికారుల సమక్షములో ఉచితంగా రాకపోకలు జరుపుకొనేందుకు వీలు కల్పిస్తామని చెప్పి, మాట తప్పినాడు.కావున మా యందు దయవుంచి, నేరేడుచర్ల మండల పరిసర ప్రాంత గ్రామాల చుట్టు ప్రక్కల 20 కిలోమీటర్ల మేర వాహనదారులకు ఇట్టి టోల్గేట్ వారు ఉచితంగా రాకపోకలు జరుపుకొనే విధముగా వెసులు బాటు చేయగరలని తమరిని కోరుచున్నాము.

## ఒకటి, రెండు, ఐదు, అంగన్వాడి కేంద్రం సెంటర్లో పోషణ పక్షంలో అవగాహన సదస్సు...





**- అంగన్వాడి సూపర్వైజర్ ఎన్. రాజలక్ష్మి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఏప్రిల్ 17/నిజం చెపుతాం న్యూస్:పోషణ పక్షంలో భాగంగా గురువారం రోజు నేరేడుచర్ల 1,2, 5 అంగన్వాడీ కేంద్రం సెంటర్ లలో సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం గురించి ,చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి గర్భవతులు ,బాలింతలు, తల్లులకు తెలియజేయడం తో పాటు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది .షెడ్యూల్లో భాగంగా బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ఆకలి పరీక్ష చేసి బాలామృతం పంపిణీ చేయడం జరిగింది. తల్లులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మరియు పోషక విలువలు నష్టపోకుండా ఎలా వంట చేసుకోవాలి, చేసి చూపించడం జరిగింది. ప్రతి ఇంట్లో కనీసం ఐదు రకాలైన మొక్కలు వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశ కార్యకర్త గురువమ్మ అంగన్వాడి టీచర్ %ం%.ఉపేంద్ర, పుష్ప ,పద్మ , తల్లులు హాజరైనారు.

## పశువుల గాలి కుంట వ్యాధి నివారణ టీకాలకార్యక్రమం

**- డాక్టర్. కే శ్రీనివాస్ రెడ్డి**



హుజూర్ నగర్ ఏప్రిల్ 17 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ లో ఈరోజు పశువుల్లో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురించి వెటర్నరీ డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో ముఖ్యంగా గేదెలు ఆవులు మేకలు గొర్రెలలో సంబంధించి ఒక త్రీవమైన వైరస్ వ్యాధి ఇది త్వరగా వ్యాపించే లక్షణం కలిగి ఉండి పశు ఆరోగ్యాన్ని క్షణింప చేస్తుందని డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు అదేవిధంగా వ్యాధి టీకాల కార్యక్రమం 14 4 2025 నుండి 15 5 2025 వరకు టీకాలు కార్యక్రమం ఉంటాయని అన్నారు రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచనలు చేశారు రైతులు తమ పశువులు ను ఉదయం 10 గంటల వరకు వదలకుండా ఇంటి దగ్గరే ఉంచి టీకాలు వేయించగలరు అన్నారు టీకాలు వేయించిన తర్వాత తాత్కాలిక జ్వరం అలసట కనిపించవచ్చు అన్నారు టీకా కార్యక్రమమునకు సంబంధించి పశువైద్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు పశువుల కు టీకా వేయడానికి వచ్చినప్పుడు సహకరించి టీకాలు వేయించగలన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి మరియు వెటర్నరీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల పాఠశాలకు మంచి పేరు తేవాలి

**- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**



తుంగతుర్తి ఏప్రిల్ 17 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల లో గురువారం జరిగిన 67వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని , విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచనలు ఇచ్చారుఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మండల విద్యాధికారి రాములు నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అభేదా ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి



నేరేడుచెర్ల ఏప్రిల్ 17 నిజం చెపుతాం న్యూస్: మే 1 వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే మేడేను జయప్రదం చేయాలని సిపిఎం నేరేడుచర్ల పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ కోరారు ఈరోజు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం చికాగో నగరంలో కార్మిక వర్గానికి ఉన్న కొంతమంది కార్మికులు తమ రక్తాన్ని తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికి కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు అన్నారు ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులుంటాయి ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు కిందపడేసి రోజుకు 8 గంటల పని దినం కోసం పోరాటం చేసి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి కార్మిక వర్గ పోరాట లా పటిమకు నిదర్శనం మేడే అన్నారు 24 గంటలలో 8 గంటలు పనిచేయాలి 8 గంటలు విశ్రాంతి తీసుకోవాలి మిగతా 8గంటలు రిక్రిమేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ కార్మికులు సాధించుకున్న దినం మే డే అన్నారు ప్రపంచంలో మొట్టమొదట అమెరికాలో ఫిలి డెల్ఫియా లో పని గంటల తగ్గింపు కోసం ప్రారంభమైన ఉద్యమం ఆ ఉద్యమాన్ని కార్మికులు ఉదృతం చేసి పరిశ్రమలను స్తంభింపజేసి నారుకార్మికుల యొక్క ప్రభంజనాన్ని అదుపు చేయలేక అమెరికా 1837 వ సంవత్సరంలో రోజుకు 8గంటల పని దినాన్ని అమెరికా ప్రభుత్వం శాసనబద్ధం చేసింది అని అన్నారు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న తమ హక్కులను భారతదేశంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు కార్మిక చట్టాల కింద తీసుకొచ్చి కార్మికుల చట్టాలని కాల రాయాలని చూస్తుంది అని అన్నారు దేశవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దు కు భాగంగా వెనుకకు తగ్గింది అని ఆయన అన్నారు ప్రపంచీకరణలో భాగంగా నేడు అమెరికా చైనా దేశంతో పోటీ పడలేక చైనా దేశం నుండి దిగుమతయే వస్తువులకు దిగుమతి సుంకం 240 శాతం విధించుటకు ప్రయత్నం చేస్తుందని అన్నారు భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్మికులను రోడ్డున పడవేసి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు రాజకీయాలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రానున్న కాలంలో దేశవ్యాప్తంగా కార్మికులు తిరగబడి బుద్ధి చెప్పాలని అన్నారు ఈ నేపథంలో నేరేడుచర్ల లో మే ఒకటో తారీకు నాడు జరుగు మేడేని నేరేడుచర్ల పట్టణ మండల కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతాంగం నిరుద్యోగులు యువకులు కాంట్రాక్టు కార్మికులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడేను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశానికి సిఐటియు మండల కన్వీనర్ నీలరామ్మూర్తి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం నేరేడుచర్ల మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మొగిలిచర్ల రుద్రమ్మ ఆనెగంటి మీనయ్య షర్టు వెంకన్న దోరేపల్లి వెంకటేశ్వర్లు వాసా సంపత్ ఎస్ కే ఆఫీస్ గుర్రం ఏసు షర్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం






**- కలెక్టర్ తేజస్ నందాలాల్ ఫవర్**

నేరేడుచర్ల, ఏప్రిల్ 17/నిజం చెపుతాం న్యూస్ : ఎన్నో ఎళ్లుగా భూ సమస్యలతో బాధపడుతున్న రైతన్నలకు భూ భారతి చట్టం ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కారమవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ అన్నారు. గురువారం భూభారతి చట్టం 2025 పై నేరేడుచర్లలోని ఎస్సార్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావడం జరిగిందని, తదుపరి రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకు సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనిని ఉన్నాయని ప్రతీ సమస్య కలెక్టర్ ద్వారా గానీ, కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతీ ఒక్కరూ గ్రామం నుండి సూర్యపేట వచ్చి సమస్యపై ధరకాస్తు ఇవ్వాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగుతుందని సమస్యని బట్టి తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామస్థాథలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి(జీపీవో) నియమించబోతున్నామని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రిల్ 14న ప్రారంబించి 4మండలాలలో పైలెట్ ప్రాజెక్ట కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతీ జిల్లాలో ఒక్కో మండలంలో అమలు చేస్తామన్నారు. జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆబూమి తమదని నిరూపించుకునేందుకు పట్టాదారు పాస్బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13(బి) లకు పాస్బుక్ నందు అలాగే 2020 అక్టోబర్లో ధరకాస్తు చేసుకున్న సాదా బైనామా ధరకాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తామని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గరిడేపల్లి, నేరేడుచర్ల మండలంలోని సాగర్ ఎడమ కాల్వల ద్వారా నీరు పారించి అత్యదికంగా వరి పండించి నాణ్యమైన బియ్యం తయారు అవుతుందని చాలా మంది చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని మొదటి -సదస్సు గరిడేపల్లి, నేరేడుచర్ల మండలంలో ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం, పాతి అమలు చేసేటప్పుడు గ్రామంలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చున్నారు. డిసెంబర్ 81న ప్రతీ గ్రామంలో ప్రతీ రైతుకి 1బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. భూములకు కూడా ఆదార్ వల్లే భూదార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతీ భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ను భూ భారతి పోర్టల్లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవ్చని తెలిపారు. సెక్షన్ల వారీగా భూ భారతి చట్టంపై పీపీటీ ద్వారా ప్రజలకు కలెక్టర్ వివరించారు. మండలంలోని చిల్లేపల్లి టోల్గేట్ వద్ద స్థానికులను ఉదింతగా పంపింది విధంగా చర్యలు తీసుకోవాలని, ఓపెన్ జిమ్లను ఏర్పాటు చేయాలని పలువురు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పర్పు రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, ఏడీ రవి, తాసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, ఏపీఎం నాగేందర్, ఏఓ జావిద్, డిప్యూటీ తాసీల్దార్ మౌనిక, మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడీమార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేశ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, పిఎసిఎస్ డైరెక్టర్లు శంకరాచారి దేవులపల్లి, కట్టా సత్యనారాయణ రెడ్డి, గంగా రంగారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, , రణపంగ నాగయ్య, బాషా, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం నాయకులు పాండు నాయక్, శ్రీనివాస్ రెడ్డి,ఆకారం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి, అజయ్, వినోద్, నాగరాజు, వెన్న హరిబాబు వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు..

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలి

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తిరుమలగిరి ఏప్రిల్ 17 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గ సంబంధించిన ప్రత్యేక అధికార మరియు ఎంపీడీవోల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అప్లై చేసుకున్న లబ్ధిదారులకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిందిగా అధికారులను ఆదేశించినతుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేలు తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## గరిడేపల్లి ఐకెపి కేంద్రంలో ప్రారంభమైన ధాన్యం కాంటాలు




గరిడేపల్లి ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ధాన్యం సేకరణ కేంద్రంలో కాంటాలను ప్రారంభించారు. గురువారం రోజు పిఎసిఎస్ సర్వారం ధాన్యం సేకరణ కేంద్రంలో అసిస్టెంట్ రిజిస్టార్ మానిటరింగ్ అధికారి జె కమల వ్యవసాయ శాఖ ఏఈఓ ఎన్ స్వప్న రెడ్డి ధాన్యం కాంటాలను కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ఏవో ప్రితమ్ కుమార్ పిఎసిఎస్ సెక్రటరీ గోపయ్య సంఘం సిబ్బంది వెంకన్న, సాయి రైతులు త్రిపురం లక్ష్మారెడ్డి, బొంత అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, విమలమ్మ, మాధవి, భాస్కర్, రామ్ రెడ్డి, సైదులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ లోపం లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి



**- తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ ఎండీసీ)పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం )శాసనసభ కమిటీ హాల్లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ పనితీరుపై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ కాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు ఇతర సిబ్బంది తోపాటు రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ సెక్రటరీ శ్రీ ఎన్ శ్రీధర్ , తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ ఇతర సిబ్బందితోపాటు తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవి గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యవేషణ లోపంతో గతంలో ఇసుక,మైనింగ్ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర వనరులను సామాన్యునికి అందకుండా చేసి కొందరి ఆదాయమును పెంచిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ఆదేశానుసారం దళారీ వ్యవస్థను నిర్మూలించి ఇసుకను సామాన్యునికి అందేటట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కృషి చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టే ప్రతి పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలానే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. సంస్థ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు

# భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలు పరిష్కారం

**- రైతుల చప్పట్లతో మొదలైన భూ భారతి చట్టం అవగాహన సదస్సు....**
**- తెజస్ నంద్ లాల్ పవార్**



గరిడేపల్లి ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ)నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న సాధాబైనమా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గరిడేపల్లి మండలం లో సాగర్ ఎడమ కాల్వల ద్వారా నీరు పారించి అత్యధికంగా వరి పడించి నాణ్యమైన బియ్యం తయారు అవుతుందని చాలా మంది చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని మొదటి సదస్సు గరిడేపల్లి మండలంలో ప్రారంభించటం చాలా సంతోషగా ఉందని రైతులు కూడా చాలా ఎక్కువ మంది రావటంతో సదస్సు విజయవంతం అయిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు గ్రామం లో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని ఈ అవకాశం ధరణి లో లేదని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. భూమిలకు ఆధార్ లాగె భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారు. సదస్సుకు వచ్చిన రైతులు నూతన చట్టం పట్ల తమ హర్షం చప్పట్లలతో వేలుబుచ్చారు. తమ భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయనె నమ్మకం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భూభారతి చట్టం ప్రజలకి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూ పరిపాలనలో సమస్యలు పరిష్కరించేందుకు సమగ్రమైన చట్టం రూపొందించడం చాలా అద్భుతం అని తెలిపారు. ప్రజలు భూమి హద్దుల వద్ద ఘర్షణ పడి కొట్లాటకి పోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి అని అన్నారు. ఇకనుంచి అలాంటి గొడవలు జరగకుండా రైతులు కలిసిమెలిసిగా ఉండాలని అన్నారు. అభిషేకాకుండా గొడవలకు సిద్ధమైతే రౌడీషీట్ పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతారని అన్నారు. కానీ ముఖ్యమంత్రి చేతులమీదుగా ఏప్రిల్ 14న ప్రారంభయించబడిన భూభారతి చట్టం సాదా బయ్ నామా అమలు విస్తీర్ణంలో మార్పులు చేర్పులు సర్వేనెంబర్ మార్పులు లాంటివి అమలు చేయవచ్చని తెలిపారు. రెవెన్యూ ప్రశాలను భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలనా అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో రైతుల భూమి రికార్డుల్లో భద్రంగా ఉంటుందని రైతులకు భూమిని ప్రధానమైనదని ధరణి పై 15 నెలల కష్టపడి కమిటీ పటిష్టమైన చట్టం రూపొందించారని రైతులకి భూభారతి ఆప్తమిత్రుడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దారులు కవిత, నాగార్జున రెడ్డి, సైదులు, కమలాకర్, మంగ, జ్యోతి, సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...



కేశంపేట ఏప్రిల్ 17(నిజం చెపుతాం)పోషకాలతో కూడిన ఆహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని కొత్తపేట సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ శమంత అన్నారు.గురువారం మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా గర్భిణులు,బాలింతలు,చిన్నపిల్లలు,కిశోర బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పోషక పదార్థాలను ప్రదర్శించారు.తల్లిపాల విశిష్టత,పోషక విలువల గురించి స్థానికులకు అంగన్ వాడీ టీచర్లు అవగాహన కల్పించారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భారతమ్మ ,సుగుణ సహాయకురాలు శ్రీలత, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, ఆశా కార్యకర్తలు సంతోష అనురాధ, గర్భిణీలు,బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల ఏప్రిల్17 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల రాములమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం ఆ గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలు సింగిల్ విండో డైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి 2వేల రూపాయలు ఇరువురు సమకూర్చిన 5వేల రూపాయలను బాదిత కుటుంబానికి గురువారం గ్రామానికి చెందిన కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి ద్వారా అందజేసినట్టు ఆ గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల శివలింగం తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గ్రామ పెద్దలు పందుల రాములు,ఏర్పుల మైసయ్య,తోలు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా...?

**- ప్రభుత్వ కార్యాలయాలను చార్జింగ్ స్టేషన్లుగా మార్చేసిన ఇరిగేషన్ అధికారులు**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం )బీ పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంను ఈవీ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జాగా కార్లలో ఇంటి నుండి బయలుదేరి వచ్చి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయంలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో విద్యుత్ కార్ల వాడకం అధికమైన నేపథ్యంలో ఇంటి దగ్గర చార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు తడిచి మోపడౌతుందన్న కారణంతో చూసేవారెవరు అడిగే వారెవరు అనే ధీమాతో ఎంచక్కా కార్యాలయంలోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవారికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1500 రూపాయల తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్తు చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాలపై ఎందుకు ఉదాసనీయంగా వ్యవహరిస్తున్నారు.




దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులపై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే.

# దుబాయ్ లో హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబాని ఆదుకోవాలి

**- తెలంగాణ రజక బీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి,**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెపుతాం)ఉపాధి కోసం దుబాయ్ కు వెళ్లిన నిర్మల్ జిల్లా సోను మండల కేంద్రం నికి చెందిన రజకుడైనప్రేమ్ సాగర్ దుబాయ్ లొ పాకిస్టాన్ ఉగ్రవాది చేతిలో11- 04- 2025శుక్రవారం హత్యకు గురికావడం, చాలా దురదుష్ట కర మైనా విషయం దీని పై యావత్ దేశప్రజలు ముక్తా కంఠం తో ఖండించాలని, తెలంగాణ రజక బీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి గురువారం భైంసా లోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ జరిగినదుర్గ టనపై కన్నీటి పరవశమై తను ఎంతొ ఆవేదన చెందారు. ఇ సందర్భంగా పో శెట్టి మాట్లాడుతూ, రాష్ట్రా వ్యాపితంగా ఎం. బి. సి.మధ్యతరగతికి, చెందిన ఎన్నో కుటుంబాలు ఉపాధి లేక బొంబాయి, దుబాయ్ లకు వలస వెళ్లి జీవనాలు గడుపు తున్నారు. ఇలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకుండనిర్లక్షం వహించడం తొ ఎందరో నీరు పేద మధ్య తరగతి కుటుంబాలు బలి అవుతున్నారు. ఇలాంటి సంఘటన లబారినుంచి గల్ఫ్ బాధితుల సంక్షేమ కోరకు ఆదుకొనే దిక్కు లేకపోవడం తొ గల్ఫ్ బాధిత కుటుంబాలు ఎంతొ దుర్ బర్గజీవితాలు గడుపు తున్నారు. దీని కంతటికీ ప్రధాన కారణంనేటి పాలకుల నిర్లక్షమే. ఇకనైనా రాష్ట్రా, కేంద్ర ప్రభుత్వ లు స్పందించి అష్టం ప్రేమ్ సాగర్ కుటుంబాని కి అన్ని విధాలుగా ఆదుకొని వారికుతుంబంనుంచి, ఒకరికి ప్రభుత్వఉద్యోగం ఇచ్చి, ఆయనకున్న అప్పులను తీర్చి, ప్రేమ్ సాగర్ మృత దేహాన్ని త్వరలో స్వగ్రామాని తీసుకు రావాలని సుంకేట పోశెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఆత్రం సుగుణక్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెప్పుతాంఇంద్రవెల్లి: ఈ నెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల సంస్మరణ సభను ప్రభుత్వం మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.గురువారం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి,సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్తూపం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు కేటాయించటం జరిగిందని అన్నారు.సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ప్రజలు భారీగా తరలి వచ్చి శాంతియుతంగా అమరవీరులకు నివాలర్పించాలన్నారు. సంస్మరణ సభకు రాష్ట్ర మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు విశాల్ పరత్వాగ్,మండల అధ్యక్షురాలు లక్ష్మీబాయి,యాకుబ్ భేగ్, తులసిరామ్, గోపీనాథ్, పీరాజి,గణేష్, నారాయన్, భగవాన్, సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యార్థులకు వీడ్కోలు..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం)సాత్నల (జైనథ్), మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల జామినిలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రస్తుతం ఆరవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు నిర్వహించారు. ఆరవ తరగతి విద్యార్థులు, ఏవడ తరగతి విద్యార్థులకు తీపి గుర్తులుగా ఫోటో ఆల్బమ్ అందజేశారు. పాఠశాల నుండి వీడ్కోలు పొందుతున్న ఏడవ తరగతి పిల్లలు పాఠశాలకు గంటల గడియారం అందజేశారు. విద్యార్థులు ఒకటవ తరగత నుండి ఏడవ తరగతి వరకు జామిని పాఠశాలలో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు ఆట, పాటలతో అలరించారూ. ప్రధానోపాధ్యాయులు కడగిరి శరత్ కుమార్ యాదవ్, సముద్రాల జ్యోతి, జయశ్రీ,,లక్ష్మణ్ ,దూస గంగన్న, పెంటపర్తి ఊశన్న,మూనహిద్, అనసూయ, మోహిజే పోచ్చిరాం గ్రామస్తులు,సోము, రాంకిషన్, హిందూ, యశోద, హిరబాయి,మారుతీ, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం దోహదం...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17(నిజం చెప్పుతాం) భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచం పాడ్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల వేగవంతమైన పరిష్కారానికి ఇది దోహదపడుతుందన్నారు. రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీల్ ప్రక్రియ ఉచిత న్యాయసహాయంతోపాటు, ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. భూధార్ కార్డుల రూపంలో రైతులకు భూముల వివరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో లేని సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ, సాదా బైనామాల క్రమబద్ధీకరణ వంటి



అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో రైతులకు వివరించారు.అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెప్పుతాం)నక్షత్ర హాస్పిటల్ లో భోరజ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన భుర్కుంటి ఆశన్న కి ఈ రోజు అత్యవసర సమయాన రక్తం అవసరం ఉ ండడంతో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి రిమ్స్ హెల్ప్ డెస్క్ సభ్యులు సుధాకర్ టాక్రే ని సంప్రదించారు. వారు వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం సుధాకర్ టాక్రే ఆధ్వర్యంలో రాంకిషన్ వారికి రక్తం ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు.



# డి వి శంకర్రావును ఘనంగా సన్మానించిన మిమ్స్ డాక్టర్ బాలనర్సింహుడు

**- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డ**

భద్రాచలం ఏప్రిల్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టుకుమాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకోగా,భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన 72 సంవత్సరాలు వయసున్న మరియు బైపాస్ సర్జరీ చేయించుకున్న కూడా లెక్కచేయకుండా రెండు జిల్లాల బెంచ్ ప్రెస్ స్థాయి పోటీలలో డివి శంకర్రావు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీల కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించడం జరిగింది ఈ బంగారు పతకం సాధించిన డివి శంకర్రావు ని మిమ్స్ హాస్పటల్ కి చెందిన డాక్టర్ బాల నరసింహుడు గురువారం సిటీ స్టైల్ జిమ్ లొ ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్, మాట్లాడుతూ బైపాస్ సర్జరీ అయిన కూడా 72 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి 60 కేజీలు ఎత్తి బంగారు పతకం సాధించడం పట్ల వారు మిగతా వారి అందరి పట్ల ఆదర్శంగా



నిలిచారు అని తెలిపారు.ఇది చాలా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ డాక్టర్ బాల నరసింహుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి,జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ నక్క కిషోర్ మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.


# సోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) గురువారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. పాఠశాలలోని ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రయోగశాలలో విద్యార్థులకు ఖగోళ శాస్త్రం, భౌతిక శాస్త్ర ప్రయోగాలు, మానవ శరీర ధర్మ శాస్త్రానికి సంబంధించి పరిజ్ఞానం పెంపొందించేలా వివిధ రకాల నమూనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన నమూనాల వల్ల ఆచరణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలు సులువుగా అర్థమవుతాయని తెలిపారు. ఈ ప్రయోగశాలను ఉపయోగించి పాఠశాలలోని విద్యార్థులందరికీ నైపుణ్యాలు పెంపొందించేలా ఆచారనాత్మక విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని ఏ ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఇటువంటి ప్రయోగశాల లేదని అన్నారు. ఇటువంటి సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల్లో పఠనాసక్తి, నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. కాగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేలా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రత్యేక చొరవతో సుమారు 19 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో మొదటగా జిల్లాలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రయోగ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల్ రూరల్ మండలం అనంత పేట్ కేజీబీవీ, మామడ మండలం పొన్కల్ ప్రభుత్వ పాఠశాల, తాండూరు మండలం బోసి ప్రభుత్వ పాఠశాల లో ఒక్కో పాఠశాలకు సుమారు 5 లక్షల చొప్పున వ్యయంతో ఈ ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, సెక్టోరల్ అధికారి రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి వినోద్, తహసిల్దార్ మల్లేష్, ఎంఈఓ పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, ఉ పాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఇలాకాలో పర్యటించిన జిల్లా ఎస్పీ





**-20 కిలోమీటర్లు మోటార్ సైకిల్ పై ప్రయాణం..**

**- మూడు కోట్ల నిధులతో.. కూసుగుప్ప నుండి రాంపురం వరకు.. బిటి రోడ్డునిర్మాణం**

ఏప్రిల్ 17,చర్ల(నిజం చెపుతాం)మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చర్ల మండలం పూసుగుప్ప గ్రామంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యటించారు.చర్ల నుండి పుసుగుప్ప వరకు దాదాపు 20 కిలోమీటర్లకు పైగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి మోటార్ సైకిలపై ప్రయాణించారు.పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్లు బీటి రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం మరియు భీమారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు.నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప,చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటల్లను ప్రారంభించనున్నామని అన్నారు.అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# భూభారతి చట్టంతో భూసమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 17 నిజం చెపుతాంభూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉ ంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. సీనియర్ ఉన్నత అధికారులు, భూ చట్టాల, న్యాయ నిపుణులు ఎంతో కాలం కసరత్తు చేసిన తర్వాత భూభారతి చట్టం రూపు దాల్చిందని తెలిపారు. సదస్సులో రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలపై వివరాలు తెలియజేసారు. మండలానికి చెందిన రైతుల నుండి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్ష నిర్వహించారు. కొత్త చట్టంతో తమ సమస్యలు తొలగిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహన



కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించి, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జాబితాను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డు గదిని తనిఖీ చేసి అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వ్యవసాయ అధికారి సంధ్యారాణి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక పంట పండదాయే,పండిన పంట చేతికి రాదాయే అకాల వర్షానికి రైతుల కన్నీరు

**రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ఎర్రన్నలు**

పాలేరు ఏప్రిల్ 17 నిజం చెపుతాం న్యూస్,,అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి నష్టపోయిన మొక్కజొన్న తోటలను పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మన్నెపల్లి సుబ్బారావు తిరుమలాయపాలెం మండలం లో అకాల వర్షానికి నష్టపోయిన రైతులు న తెలంగాణ రైతు సంఘం బృందం నష్టపోయిన పంటలను పరిశీలించి రైతుల ఓదార్చారు పిండి ప్రోలు గ్రామంలో మొక్కజొన్న రైతులు చేతికొచ్చిన పంట మొత్తం భూమి నేలకు ఒరిగిపోవడం వల్ల రైతుల నష్టపోవాల్సి వచ్చిందని తాత సత్యనారాయణ అనే రైతు మొక్కజొన్న తోటలను పరిశీలించారు యొక్క సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ అకాల వర్షం వల్ల కళ్ళల్లో మిర్చి రైతులు చేతికొచ్చిన వరి పంట అట్లాగే మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆరుగాలం కష్టపడి చేతికొచ్చే టైం కి ఇట్లా నష్టపోటం దారుణమని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులు అంచనా వేసి



వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మన్నెపల్లి సుబ్బారావు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తుళ్లూరు నాగేశ్వరరావు బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య పద్మనాభుల సుధాకర్ రావు వర్షపొంగ వీరన్న దాసరి మహేందర్ దొండేటి నిర్మల్రావు పప్పుల ఉపేందర్ దొడ్ల లింగస్వామి పాపిట్ల సత్యనారాయణ ఏపూరి వర కుమార్ పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబంతో సన్న బియ్యం భోజనం,చేసిన ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య

భద్రాచలం ఏప్రిల్ 17 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, ఒక నిరుపేద లబ్దిదారుడి ఇంట్లో ఆ



కుటుంబ సభ్యులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య,భద్రాచలం పట్టణం ఎంపీ కాలనీ సన్నబియ్యం లబ్దిదారుడు కొండా సతీష్ ఇంట్లో జిల్లాలోని ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ కిసాన్ సేల్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు.లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పిన సతీష్ కుటుంబ సభ్యులు, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి పొదెం వీరయ్య,వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని కొండా సతీష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## మహిళల జీవనశైలి పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన సదస్సు



బోనకల్, ఏప్రిల్ 17. నిజం చెపుతా%శీ%: ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో భాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో మహిళల జీవనశైలి పరిశుభ్రత ఆరోగ్యం అనే అంశంపై మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కరుణ మాట్లాడుతూ మహిళలు వారి యొక్క జీవన విధానంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి వివరించారు వారు తీసుకోవాల్సిన పోషకాహారం ,అలాగే పాటించవలసిన పరిశుభ్రత గురించి తెలిపారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తి మీ పాటిస్తూ ప్రతి ఒక్క మహిళ తన ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తూ అదే విధంగా వారి కుటుంబం మొత్తాన్ని కూడా సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్స్ , ఆశా కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినా కార్యకర్తలు

**- కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మొద్దు**
**- మోసపూరిత బిజెపిని బంగాళ ఖాత%శీ%లో కలిపే రోజులు దగ్గరలో ఉన్నాయి**
**- పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్**

బోనకల్ ,ఏప్రిల్17, నిజం చెపుతాం:ఏఐసీసీ ,పిసిసి ఆదేశాల మేరకు బోనకల్ మండల పరిధిలోని కలకోట,రాయన్నపేట గ్రామాలలో గురువారం జై బాపు...జై భీమ్...జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా కలకోట గ్రామంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తండ్రి స్వర్గీయ పైడిపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళులర్పించిన, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు పి.సి.సి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం జై బాపు జై భీమ్ కార్యక్రమాన్ని కలకోట గ్రామంలో నిర్వహించి, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు ఎవరు ఏమి చేస్తున్నారు, అర్థం చేసుకొని ప్రభుత్వానికి బాసటగా నిలవాలని వారు సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు . కలకోట గ్రామ శాఖ అధ్యక్షులు చవా లక్ష్మణరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బందెల ముత్తయ్య, బద్రు నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.






## కామ్రేడ్ దండి. భాస్కర్ 9 వ వర్ధంతి

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



పాలేరు ఏప్రిల్ 17 నిజం చెప్పుతాం న్యూస్,,గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం నందు కామ్రేడ్ దండి.భాస్కర్ 9 వ వర్ధంతి సభ వారి స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథి గా పాల్గొని చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మ కు శాంతి కలగాలని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించిన,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గం లో , ఆర్థిక సాయం చేసుకుంటూ, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన, మన కామ్రేడ్, ఆయనతో పాటు నేను కూడా, జెండాలతో సంబంధం లేకుండా, ప్రజల కోసం ప్రజల తరపున, ఎంతో రిస్కు తీసుకొని ఆ రోజుల్లో కష్టపడ్డాం అలాంటి వ్యక్తి, కామ్రేడ్ దండి భాస్కర్ తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.వారు ప్రతీక్ క్షణం ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారు అన్నారు.వారి జీవిత కాలం నిత్యం ప్రజల పక్షాన నిలబడ్డారు అన్నారు.

## రీజినల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశం

**- ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**
**- బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలి**
**- మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను ప్రస్తావించిన టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ**
**- త్వరలోనే మండల వాసులకు బిఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందిస్తాం : బిఎస్ఎన్ఎల్ డీజీఎం**

ఖమ్మం, ఎప్రిల్ 17: నిజం చెపుతా%శీ%:భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రీజినల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశం నల్లగొండ పానగల్ ఉన్న బీఎస్ఏఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థను బలోపేతం చేసి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు,ప్రైవేటు సంస్థలకు దీటుగా బిఎస్ఎన్ఎల్ సంస్థను అగ్రభాగాన నిలపాలని అధికారులకు సూచించారు,మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాల వారికి కూడా బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని పిలుపునిచ్చారు.అవసరమైన చోట కొత్త టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అదేవిధంగా 2జి,3జి,4జి,5జి సేవలను ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.బిఎస్ఎన్ఎల్ సంస్థను మరింత విస్తృతపరచటానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అనంతరం బోనకల్ మండలం చెందిన టెలికం కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ డిస్టిక్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ముష్టికుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన దృష్టికి మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను తీసుకువెళ్లారు,మండల వాసులకు బిఎస్ఎన్ఎల్ సేవలను అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, సానుకూలంగా స్పందించిన డీజిఎం త్వరలోనే మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు,ఖమ్మం జిల్లాకి సంబంధించిన టెలికామ్ అడ్వైజర్ కమిటీ సభ్యులను సమావేశంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్య వద్దిరాజు చంద్ర,ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు,డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎస్ కె ఇమామ్ సాహెబ్, యసా వేంకటేశ్వర్లు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, మచ్చా రామారావు,బానోత్ రంజిత్ నాయక్, పల్లెల రామ లక్ష్మయ్య,బడసు కనకరాజు, పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగులు సమాజ సేవలో ముందుండాలి: ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):- విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములై ముందుండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజ సేవకు అంకితమైన విశ్రాంత ఉద్యోగురాలు గుర్నాల సరోజినమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు

## తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు ఐటిసి పిఎస్పిడి సహకారం

భద్రాచలం ఏప్రిల్ 17 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పుట్టుకతో వచ్చు తలసేమియా,సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉన్నదని,ఈవ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం 20 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఎక్కించాల్సిన ఆవశ్యకత కలదని, అందుకని గిరిజనర సంక్షేమం మరియు పేద ప్రజల సౌకర్యార్థం ఐటిసి పిఎస్పిడి సంస్థ ప్రత్యేక కార్యక్రమం చేపట్టినారు.ఈవ్యాధి నివారణ, నిర్ధారణ పరీక్షల కొరకు,ఐటిసి పిఎస్పిడి సారపాక వారు రూ.5లక్షల విలువ గల 1800 కిట్లు (పరికరాలను) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం భద్రాచలం వారికి అందించినారు.వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ అందించిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, జనరల్ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డి. చెంగల్రావు గార్లకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంను ఇదే విధంగా తదుపరి మూడు సంవత్సరాలు కొనసాగించవలెనని డా.ఎస్.ఎల్. కాంతారావు ఐఆర్సఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కోరగా, వారు అందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపినారు.అదే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణకు పూర్తిగా సహకారం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,కి కృతజ్ఞతలు తెలిపినారు.భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోపర్సీస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలనిడా.ఎన్.ఎల్.కాంతారావుకోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులతో సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):- మానసిక దివ్యాంగుల, అందుల ప్రత్యేక పాఠశాలలకు సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తుందని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్య దర్శి సిద్దయ్య తెలిపారు. గురువారం స్నేహ సొసైటీలో దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దాదాపు 275 మంది దివ్యాంగులకు వెల్లడించారు విద్యను అందిస్తున్నామని వెల్లడించారు.

## సిర్పూర్ లో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):-మోపాల్ మండలం సిర్పూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిర్పూర్ గ్రామంలో బడిబాటను గురువారం నిర్వహించారు. గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను అలాగే ఇతర గ్రామాల లోని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులను కలిసి సిర్పూర్ ఉన్నత పాఠశాల సాధించిన విజయాలను, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు పొందిన బహుమతుల వివరాల పుస్తకాన్ని తల్లిదండ్రులకు అందజేశారు.

## గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 ( నిజం చెపుతాం)సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ను హబ్సిగూడ లో సన్మానించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి అకాడమీలో వైస్ఛాన్సలర్గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గాను బాధ్యతలు నిర్వర్తించారు అని నేషనల్ అసెసమెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్)కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగాను పనిచేశారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ , బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతన సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):- గ్రామపంచాయతీ కార్మికుల వేతన సమస్యలు పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ధర్నా చౌక్లో ఒక్కరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,740 గ్రామపంచాయతీల్లో సుమారు 60 వేల మంది కార్మికులు వివిధ కేటగిరీలల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. నెలలు తరబడి జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తన కూతురు పెళ్లికి ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం తన కూతురు వివాహానికి రావాల్సిందిగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ( కేటీర్) ను బంజారా హిల్స్ నంది నగర్ లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

# అఖండ హరినామ సప్త ప్రారంభం నర్సింగ్ రావు పల్లి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 17నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సిరావుపల్లి గ్రామంలో అఖండ హరినామ సప్త ప్రారంభం చేస్తున్నందున సప్త సభ అధ్యక్షులు అశోక్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ సప్త జరుపబడు చున్నాది మరియు గురువారం రోజున హనుమాన్ మందిరంలో విట్టలేశునిచిత్రపటానికి పూలమాలలు వేసి గాత పూజ చేసి పసుపు కుంకుమలు అక్షంతలు వేసి హరినామ అంటూ భజనలు చే సిరి ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ చిన్న మోహన్ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ సుబ్బురి సాయిలు మాజీ వైస్ ఎంపీపీ గోగుల పండరి మాజీ ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్ బొజ్జ బాలయ్య గైని సునీల్ సుబ్బురి నారాయణ గోవింద్ సాయి రెడ్డి సుబ్బారి మొగులయ్య మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు



గ్రామ యువకులు ఈ అఖండ హరినామ సప్తలో పాల్గొనడం జరిగింది

# కాప్రా డివిజన్ లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం..

## - ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) కాప్రా ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలు, గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా పొట్టు బాబురావు , పడమటి మల్లారెడ్డి , గుడి సత్యనారాయణ, ఉప్పల వినోద్ కుమార్,ఊర్ల శ్రీధర్ రెడ్డి,బాపది నరేందర్ గౌడ్ ,ప్రమాణ స్వీకారం చేయించారుఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ కృష్ణమాచారి,ఇన్స్పెక్టర్ ప్రణీత్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,మాజీ కార్పొరేటర్లు



సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,పావని రెడ్డి,,అంజి రెడ్డి రాఘవ రెడ్డి,కాశెట్టి ప్రసాద్,పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ ,నాగరాజు భూపాల్ రెడ్డి,అజీజ్ పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు




## - కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాంచిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది,డివిజన్లోని చిల్కానగర్ యాదగిరి రేషన్ షాప్ వీధిలో లో స్ట్రాం వాటర్ డ్రైన్స్ మరియు సిసి రోడ్ల కొరకు చిల్కానగర్ మరల మైసమ్మ ఆలయం,మర్రిచెట్టు బొడ్రాయి ప్రాంతంలో స్ట్రాం వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ టెంపుల్ ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్ ల కు మరియు సిసి రోడ్ల కువెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వెనకాల మున్సిపల్ మైదానంలో విషాతాత్ ఎన్క్లేవ్, హైకోర్టు కాలనీ ,అజ్మత్ నగర్, ఆదర్శనగర్ గ్రౌండ్లో, చిల్కానగర్ గుట్ట పైన, బీరప్ప గడ్డ ప్రాంతంలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి

## - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్,

## - ఈడీ కార్యాలయం ముందు భారీ ధర్నా,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 17 ( నిజం చెపుతాం) నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా




అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాలకీర్తన్ సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 17(నిజం చెపుతాం)నగల్ గిద్ద మండల పరిధిలోని కొండనాయక తండ(ఏనక్ పల్లి) లో గురువారం రోజు పండరీపూర్ అంబదాస్ మహారాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కల కీర్తన్ సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం వారు పూజ కార్యక్రమాలు నిర్వహించి అంబాదాసు మహారాజు గారి ఆశీర్వాదం తిసుకోవడం జరిగింది అలాగే మహారాజు , గ్రామ తండ పెద్దలు వారిని శలువతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో వారితో పాటు అంజి రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్, పండరినాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి,మారుతి,అంజి రెడ్డి మాజీ సర్పంచ్,గణపతి,



ఈశ్వరప్ప,అశోక్ రెడ్డి,అశోక్ మాజీ ఉప సర్పంచ్ మరియు తాండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ గార్లపై బిజెపి రాజకీయ వేధింపులకు నిరసనగా ధర్నా






## - కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 17(నిజం చెపుతాం) కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఎదుర్కోవడం చేతకాక తప్పుడు కేసులు పెట్టి కక్ష రాజకీయాలకు తెరలేపుతున్న సందర్భంగా ఈరోజు హైదరాబాదు మహానగరంలోని ఈడి ఆఫీస్ ఎదుట నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ గార్లపై బిజెపి రాజకీయ వేధింపులకు నిరసనగా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుగ్గిల శ్రీధర్ బాబు గారు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మరియు బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ గారి పై మరియు వారి కుటుంబం పై ఎన్నో తప్పుడు కేసులు పెట్టి వారిని భయభ్రాంతులకు గురిచేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని ఎన్ని కేసులు పెట్టిన సరే వారిని నమ్మిన ప్రజల కోసం వారు నమ్ముకున్న దేశం కోసం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారని భయపడే పరిస్థితిలో లేరనీ వారు అన్నారు దేశం కోసం వారి కుటుంబ ఎన్నో త్యాగాలు చేసిందని ఈ సందర్భంగా వారు అన్నారుఈ కార్యక్రమంలో వారితోపాటు సహచర ఎమ్మెల్యేల బృందం మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముక్య నాయకులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

## - మందుముల పరమేశ్వర్రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (నిజం చెపుతాం) సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి సౌజన్య 32 వేలు,శ్రీలక్ష్మి 24 వేలు వీరయ్య 45 వేలు ఎస్.కె మదర్ భాష 60 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, రామంతపూర్ డివిజన్



వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, బకరం అరుణ్,ఢిల్లీ రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్, నక్క మల్లి గౌడ్,కుమార్, ప్రశాంత్, రంగుల శేఖర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఈడీ కేసులు పెట్టి ఛార్జిషీట్ నమోదు చేసినందుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్లో ఏడుగురికి జైలు శిక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నిజం చెపుతాం):-డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన ఏడుగురికి జైలు శిక్ష, మరో 5 గురికి జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ ప్రసాద్ తెలిపారు. నగరంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈరోజు కౌన్సిలింగ్ నిర్వహించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, ఒకరికి ఒక రోజు, ఆరుగురికి 2 రోజుల జైలు శిక్ష, మరో ఐదుగురికి రూ. 8,500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# విద్యార్థులు చక్కని దస్తూరి మెరుగు పరుచుకోవటానికి నోటు పుస్తకాలను సద్వినియోగించుకోవాలి



## - టి.రమ,మండల విద్యాశాఖ అధికారి

భద్రాచలం ఏప్రిల్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఐ.ఏ.ఎస్ సారథ్యంలో ఐటిసి సారపాక వారి సహకారంతో 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రెండు చొప్పున నోటు పుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి టి. రమ మరియు డి. చంగల్ రావు, ఐటిసి చీఫ్ మేనేజర్, అందజేసినారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, విద్యార్థులపై అత్యంత శ్రద్ధతో ఐ టి సి వారి సహకారంతో పాఠశాలలకు పంపిణీ చేస్తున్న ఈ నోటు పుస్తకాలను విద్యార్థులు వేసవి సెలవులలో చేతి రాతను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. తెలుగు మరియు ఆంగ్లము చేతిరాతను విద్యార్థులు అభివృద్ధి పరుచుకోవాలని విద్యార్థులు ఆ నోటు పుస్తకాలను సద్వినియోగపరచుకోవడానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పాఠశాలలప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వేసవి సెలవుల్లో నోటు పుస్తకాలను పూర్తిచేసే విధంగా పర్యవేక్షణ నిర్వహించాలని కోరినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి. చంగల్ రావు, ఐటీసీ, చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, యొక్క ఆదేశానుసారం ఈ మంచి కార్యక్రమాన్ని తలపెట్టామని విద్యార్థులలో రాతపూర్వక నైపుణ్యాలు పెంచడం కోసం ఈ నోట్ బుక్స్ వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధపాఠశాలలప్రధానోపాధ్యాయులు మరియు మండల వనరుల కేంద్రం సిబ్బంది హాజరైనారు.